ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 17, నవంబర్ 2023 16 పేజీలు



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం



16వ పేజీలో...



# నేడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16 :

నేడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మణుగూరులో పర్యటించనున్నారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు పినపాక ఏజెన్సీలోని మణుగూరుకు రాహుల్ గాంధీ రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు పట్టణంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఆయన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి హెలికాప్టర్లలో ఉదయం సుమారు 10 గంటలకు మణుగూరు చేరుకుని ఇక్కడ రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం హాజరవుతారని, జిల్లా నాయకులు పాల్గొననున్నారు.

## కట్టుదిట్టమైన పోలీస్ భద్రత

- మణుగూరులో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ వినీత్.జీ
- అనుమతి లేకుండా డ్రోన్ వినియోగిస్తే చర్యలు
- డీఎస్పీ ఎస్పీ రాఘవేందర్‌రావు



2వ పేజీలో...



2 లో..

## నియమావళి ఉల్లంఘిస్తే .. చట్టపరమైన చర్యలు

- కులం, మతం పేరుతో రెచ్చగొడితే నేరం
- చట్టం 1951 ప్రకారం శిక్షలు

ప్రభాతవార్త, ఖమ్మం : భారత రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తిని కలిగి ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి స్వంత్రంత నిర్ణయాలు తీసుకుని పటిష్టంగా అమలు చేస్తుంది. భారతదేశం అతిపెద్ద ప్రజా స్వామ్య దేశం ప్రజాస్వామ్య విజయం పారదర్శక ఎన్నికల నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రతి ఐదు సంవత్సరాల ఒకసారి భారత ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు మొదలుకుని అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాల్సిందే. లేని పక్షంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం శిక్ష, జరిమానా విధించేందుకు ఎన్నికల కమిషన్ నిర్ణయించిన సంగతి తెలిసిందే.



16వ పేజీలో...

## ఎన్నికల పరిశీలకులతో డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సమీక్ష

జిల్లాలోని ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయల్ అధ్యక్షతన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాకు సరిహద్దు ప్రాంతాలైన చట్టి, అశ్వారావుపేట చెక్‌పోస్టుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు.



16లో...

## మాతా, శిశు మరణాలు సంభవించకుండా చూడాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు కావాలి
- డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష

## ఎన్నికల బరిలో 95 మంది అభ్యర్థులు



16వ పేజీలో...

- ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలి
- విలేఖరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

# నేడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

పినపాక నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు, కాంగ్రెస్, సీపీఐ, తెలంగాణ జన సమితి. వైఎస్ఆర్‌టీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు రాహుల్ గాంధీ పర్యటన తరలిరానున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు అనంతరం నర్సంపేట, వరంగల్ ఈస్ట్, వెస్ట్‌కు అక్కడ నుంచి రోడ్డు మార్గంలో రాజేంద్రనగర్‌కు చేరుకుని ప్రచారం సభలో పాల్గొని ఆతర్వాత ఢిల్లీ వెళ్లినున్నారు.

### మణుగూరులో పర్యటించిన జిల్లా ఏస్పీ వినిత్

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఈ నెల 17న పినపాక ఏజెన్సీలోని మణుగూరుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రానున్న సందర్భంగా జిల్లా ఏస్పీ వినిత్.జి గురువారం డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావుతో కలిసి మణుగూరులో పర్యటించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌ను సందర్శించి పరిశీలించి, పట్టణంలో పర్యటించి రాహుల్ గాంధీ రాక నేపథ్యంలో అంబేద్కర్ కూడిలి వద్ద కూడా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేయాలని



పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ ఏ. రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### అనుమతి లేకుండా డ్రోన్ వినియోగిస్తే చర్యలు తప్పవు: డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు

మణుగూరులో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటన నేపథ్యంలో ఎవరైన సరే డ్రోన్ కెమోరాలు వినియోగిస్తే చర్యలు తప్పవని మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు అన్నారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో డ్రోన్ కెమోరాలు నిషేధమని అన్నారు. నిబంధనలు ఉల్లంఘుంచి ప్రవర్తించిన వారిపై, అనుమతి లేకుండా డ్రోన్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

## నియమావళి ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

మొదటి పేజీ తరువాయి

కులం, మతం, వర్గం, తెగ, బాషా పరంగా రెచ్చగొట్టవద్దు. శత్రువుత్వాని పెంచితే ప్రజా ప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల నియమావళీని ఉల్లంఘించినట్లు అవుతుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే జైళ్ల శిక్షతో పాటు జరిమానా కూడా విధిసా_్తరు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇతర పార్టీలకు చెందిన అభ్యర్ధి సమావేశాలు, బహిరంగ సభల వద్ద గొడవలు చేసిన అభ్యంతరకరంగా ప్రవర్తించిన నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం జైళ్ల శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్ధులు ఓటర్లను పోలింగ్ స్టేషన్‌కు తీసుకరావడం, తిరిగి పంపించేందుకు ఏలాంటి వాహనాలను ఏర్పాటు చేసిన నేరంగానే పరిగణిస్తారు. ఇందులో భాగంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం జైలుశిక్ష, జరిమానా విధిస్తారు. అధికారులు, ఉద్యోగులు కూడా ఎన్నికల నియమ నిబంధనలను, విధులను ఉపేక్షించవద్దు. ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం విధించే శిక్షను అనుభవించాల్సి ఉంటుంది. ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న వ్యక్తులు ఎన్నికల, పోలింగ్, కౌంటింగ్ ఎజెంట్‌లుగా వ్యవహరిస్తే నియమావళీ ఉల్లంఘన కిందకే వస్తారు. చట్టం ప్రకారం జైలుశిక్ష, జరిమానా విధిస్తారు. ఇదిలా ఉండగా ఎన్నికల పోలింగ్‌కు 48గంటల ముందు నుంచి బహిరంగ సభలు, ప్రచారాలు నిర్వహించవద్దు. ప్రసార సాధనాల ద్వారా ప్రచారం చేయించవద్దు. ఏలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రచారం నిమిత్తం చేపట్టిన ఎన్నికల నియమావళీ ఉల్ల్లంఘన కిందకే వస్తుంది. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పోలింగ్‌కు సంబందించి విషయాలను ఎంతో గోప్యంగా ఉంచాలి. ఉల్లంఘిస్తే చట్టం పరంగా చర్యలు తీసుకుంటారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ఎన్నికలను పక్పడ్భందీగా నిర్వహించేందుకు ఒకవైపు పోలీస్ అధికారులు, మరోవైపు ఎన్నికల అధికారులు గట్టినిఘా ఉంచారు. తనిఖీలు ముమ్మరం చేశారు.

ఇప్పటికే వాహనాల తనిఖీల్లో నగదు, బంగారం, తదితర విలువైన వస్తువులను స్వాధీనపర్చుకుని సీజ్ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా, అంతర్‌జిల్లా సరిహద్దుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అధికారులు, పోలీస్, టాస్ ్కఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా పటిష్టం చేశారు. ఎప్పటికప్పుడూ అధికారులు తనిఖీలను పర్యవేక్షిస్తున్నారు.

డిజిటల్ లావాదేవీలపై నిఘా ఉంచిన సంగతి తెలిసిందే. రూ.50వేలకు మించి నగదు తరలిస్తే ఏలాంటి ఆధారాలు చూపకపోతే పోలీసులు, అధికారులు సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఎని ్నకలను పక్పడ్భందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

# జిల్లాలో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జనరల్ అబ్జర్వర్ డా.హెచ్.ఎన్‌గోపాలకృష్ణ

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*




జిల్లాలోని ఎన్నికలను పకడ్భందీగా నిర్వహించ డానికి నోడల్ అధికారుల సమన్వ యంతో పనిచేయాలని అన్ని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. హెచ్. ఎన్. గోపాలకృష్ణ సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో ఈనెల 30వ తేదిన జరుగనున్న శాసనసభ ఎన్నికలపై ఎన్నికల నోడల్ ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాన్ని గురువారం జనరల్ అజ్వర్వర్ గోపాలకృష్ణ పోలీస్ అబ్స ర్వేర్ తోగో కర్గా ఎక్స పెండ్ అబ్స ర్వర్ రాహుల్ పంజాబ్రావ్, గవండేలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి వివిధ శాఖలు ఇప్పటి వరకు చేపట్టిన కార్యచరణ గురించి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ జరిగే 30వ తేదిన ఏ చిన్న పొరపాటు జరగకుండా పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 29, 30వ తేదిల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరాపు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా స్వీప్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, విద్యుత్, తదితర మౌళిక వసతులు కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ, కలెక్టర్ సిక్తపట్నాయక్,ట్రైనీ కలెక్టర్ శ్రద్దాశుక్లా,

అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ భారీ, డీఆర్వో వైవి గణేష్, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూం పరిశీలన

*మహబూబాబాద్, నవంబర్16, ప్రభాతవార్త*



జిల్లాకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో స్ట్రాంగ్‌రూం భద్రతతోపాటు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నందున జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలసి జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్ గురువారం సందర్శించి పరిశీలించారు. ముందుగా స్ట్రాంగ్ రూం భద్రతను పరిశీలించి అనంతరం కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఐడిఒసికి చేరుకున్న అధికారులు సెకండ్ రాండమైజేషన్‌పై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్‌లకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సుబ్బారావు, ఎల్‌డిఎం సత్యనారాయణమూర్తి, ఈడిఎం ప్రశాంత్, ఐటి టెక్నికల్ వినయ్, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో కవి గాయకుల పాత్ర అమోఘం

### - కలెక్టర్ సిక్తాపట్నాయక్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



సామాజిక సమస్యలపై రచనలు చేసి పాటల ద్వారా చైతన్యం నింపుతూ సమాజ అభివృద్ధికి దోపదపడే కవి గాయకుల పాత్ర అభినందనీయమని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. నవంబర్ 30న రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై పాట ద్వారా అవగాహన కల్పించుటకు జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో ప్రొటెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సౌరం ప్రవీణ్‌కుమార్(కళాశ్రీ) రాసిన ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం పాటను స్థానిక కాజిపేట పోలీస్టేషన్లో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రావెళ్ల రామారావు స్వరకల్పన గానం చేయగా గురువారం రోజున కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత పాట సీడిని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారం కోసం మరెన్నో రచనల ద్వారా మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాసిన పాటను ప్రజల్లోకి చేరేలా ఓటు శాతాన్ని పెంచుటకు పలు సామాజిక మాధ్యమాల ద్వారా అందించి ప్రజాచైతన్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్ర్రాలలో వసతులు కల్పించాలి


### I7 శాతం లోపు తేమ ఉంటేనే మద్ధతు ధర

### ములుగు అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్

*ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్ట్ ర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్, త్రాగునీరు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరా అధికారి అరవింద్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ డి.ఎం రాములు, డిఆర్డిఓ రమాదేవి, డిఎంఓ, ఎంవిఐ, డిఏఓ, జిసీసీ మేనేజర్, ఏఓ, ఏఈఓలు, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్, జిల్లా రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష: వేమూరి



మునగాల ప్రభాతవార్త:

గురువారం మునగాల మండలం పరిధిలోని నరసింహపురం గ్రామంలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, రెండవ సారి ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు కోసం గ్రామంలో గడపగడపకు కేసీఆర్ అందించే సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు వేమూరి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనే ప్రజలందరికీ శ్రీరామరక్షని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాగా, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ, సామాన్య మధ్యతరగతి ప్రజల రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందుతూ అభివృద్ధిలో దూసుకుపోతున్న కేసీఆర్ సర్కార్కు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో అల్లి చిన్న రామయ్య, అల్లి కనకారావు, బొమ్మ అంజయ్య, కేశగాని వెంకన్న, చెరువుపల్లి లింగయ్య, వీరబోయిన శ్రీను, కేశబోయిన వెంకన్న, పానుగుల లింగయ్య, భారి లక్ష్మయ్య, భారి బొబ్బయ్య, వీరబోయిన ముత్తయ్య, బాలిన నాగేశ్వరరావు, చెర్వుపల్లి గోపి, బుద్ధి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఆదర్శ వివాహం

### – జంబు ద్వీప జన జాగృతి ఆధ్వర్యంలో

మునుగోడు నవంబర్ 16 ప్రభాతవార్త



కిరణ్‌కుమార్ మహారాజ్ – కావేరి మహారాణిల సామాజిక వివాహం (సోషల్ మ్యారేజి) మండలకేంద్రంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జంబు ద్వీప జనజాగృతి (జె 3) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా, మండల జంబు ద్వీప జనజాగృతి సంఘం నాయకులు, అన్ని గ్రామాల రక్త సంబంధీకులు, మహారాజులు, మహారాణులు ప్రతి ఒక్కరు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి ఏర్పుల గాలయ్య హాజరై మాట్లాడుతూ ఆది దంపతులు సావిత్రిభాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రామా బాయి ఆదర్శ జీవిత చరిత్రల సాక్షిగా స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో ఆదర్శ వివాహాలను చేసుకోవాలన్నారు. వివాహం అనంతరం మునుగోడు చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, లింగస్వామి, గిరి, అంజి, మారయ య్య, సాయి, మునుగోడు మండల ధర్మసమాజ్ పార్టీ కన్వీనర్ లింగస్వామి మహారాజ్, లక్ష్మయ్య, మధుకర్, ఉపేందర్, కిరణ్, నవీన్, రాంబాబు, అజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సహాయం అందించిన సమిష్టి ఫౌండేషన్

నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త



ఒక నిరుపేద కుటుంబంలో ఉన్న సమస్యలను తెలుసుకుని వారికి సహాయం అందించడం కోసం కదిలి వచ్చిన సమిష్టి ఫౌండేషన్. వివరాలలోకి వెళ్ళగా నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఇచీవలి అనారోగ్యంతో మృతి చెందిన చింతల లింగమ్మ కుటుంబంలో ఆమె భర్త అనారోగ్యంతో బాధ పడుతున్నారు, అదేవ ఇధంగా వారి కుమార్తె మతిస్థిమితం లేక బాధపడుత్ను న్నారని తెలుసుకుని వారి బాధల గురించి సమిష్టి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు జెట్టి శివ ప్రసాద్ వారి ఫౌండేషన్‌కు సమాచారం అందించగా నార్కట్‌పల్లికి చెందిన ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర వస్తువులను, కూరగాయలను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వంగాల సాయి చరణ్, నోముల స్వామి, వల్లమల సూర్యప్రకాశ్, శోభన్ బాబు, కొండగడప చింటూ, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లగించినందుకు కేసు నమోదు

**నాగార్జునసాగర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి, నిబంధనలు ఉల్లఘించినందుకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ సంపత్ తెలిపారు. పైలాన్ కాలనీకి చెందిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, హిల్‌కాలనీకి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ ఆదాస్ విక్రంపై కేసు నమెదు అయినట్లు తెలిపారు.

## ఎలక్ట్రీషన్ల అభివృద్ధికి కృషి చేస్తా – ఎంపిపి

నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త

ఇటీవలి నూతనంగా ఏర్పడిన నార్కట్‌పల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రీషన్లు మరియు ఎలక్ట్రికల్స్ దుకాణాల అసోసియేషన్ అభివృద్ధికి పూర్తి చేయూతనందిస్తానని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి



నరేందర్ రెడ్డి అన్నారు. అసోసియేషన్ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. మండలంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బోడ వెంకన్న, కొప్పు అజయ్, యాదగిరి, కనకారావు, రమేశ్, బెల్లి దశరథ, అజయ్, పృధ్వి, వెంకట్, రవి తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా ఆత్మహత్య

**నాగార్జునసాగర్, నవంబర్ 16, ప్రభాతవార్త:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో గురువారం ఉదయం ఒక మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుందని నాగార్జునసాగర్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రచారం బండి అరుణ భర్త వెంకటరాములు, వయస్సు 31, అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు ఉదయం ఏడు గంటలకు సమాచారం అందించారు. భర్త అనుమానించడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఒకకుమార్తె ఉన్నది. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి దాసరి నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మండల గౌడసంఘం అధ్యక్షునిగా సతీష్

ములకలపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల గౌడసంఘం నూతన అధ్యక్షునిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ వెంకటేష్‌గౌడ్ గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మాధారం గ్రామానికి చెందిన కాశబోయిన సతీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత గౌడలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏజెన్సీ గౌడల బతుకుల్లో మార్పులేదని, గౌడలను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. కులవృత్తిలో భాగంగా తాటిచెట్టుపై నుంచి కిందపడిన గీతకార్మికులకు ప్రమాదబీమా కల్పించాలని, వారికి హక్కులు కల్పించాలని, గౌడ కుటుంబాలకు బీమా వర్తింపచేయాలని, తాటిచెట్టుపై నుంచి పడి గాయాలపాలైన వారికి ఆసుపత్రి ఖర్చులకు రూ.లక్ష ఇవ్వాలని, మృతిచెందిన కుటుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## హాలియాలో ఐటీ దాడులు

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 16 :

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన రైస్ మిల్‌లో, సంస్థకు చెందిన మేనేజింగ్ డైరెక్టర్ అయిన చిట్టిపోలు యాదగిరి నివాసంలో గురువారం ఐటీ దాడులు జరిగాయి. ఉదయం 6 గంటలకు రెండు బృందాలు ఒకే సమయంలో అటు రైస్‌మిల్‌లలో, ఇటు వారి ఇంటిలోకి ప్రవేశించి అక్కడ ఉన్న వారి ఫోన్‌లను స్వాదీనపరుచుకొని విచారణ చేస్తున్నారు. రోజంతా వారి బ్యాంక్ అకౌంట్ల లెక్కలకు సంబందించిన వివరాలను సేకరించి పరిశీలిస్తూ విచారణ నిర్వహిస్తున్నట్లు సమాచారం. రాత్రి 7 గంటల వరకు కూడా ఐటీ అధికారులు ఇంకను విచారిస్తూనే ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కామేపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:



విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అ . బత్తుల లక్ష్మయ్యకు చెందిన గేదె మేత కోసం బుధవారం వెలుతుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో షాక్‌కు గురై మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.70వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. పశువైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ గురువారం పంచనామా నిర్వహించారు. ప్రమాద సమాచారం తెలుసుకుని సంఘటన స్థలాన్ని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, సిబ్బంది, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, గ్రామపెద్దలు దేవెండ్ల రామకృష్ణ సందర్శించారు. ఈ ప్రమాదం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. బాధిత రైతును ఆదుకోవాలని వారుకోరారు.

## భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఎర్రగుంట వెంకటేశం

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి పట్టణ పద్మశాలి సంఘ సమావేశం జిల్లా పద్మవాలి సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశం ఆధ్వర్యంలో గురువారం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. పద్మశాలి సంఘ పట్టణ అధ్యక్షుడిగా ఎర్రగుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా చిందం కృష్ణ, ఉపాధ్యక్షులుగా గుర్రం శ్రీశ్రీను, కైరం కొండ వెంకటేశం, కోశాధికారిగా భోగ శివకుమార్, భోనగిరి నరేందర్, సహాయ కార్యదర్శిగా జిల్లా జగదీష్, కే.ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా భోగా సాయిబాబా, పులగం నారాయణ, కార్యవర్గ సభ్యులు ఎర్రగుంట విట్టల్, సామల రవీందర్, నామాల వెంకటేష్, సుంకి కృష్ణ, శ్రీనివాస్ కుమార్, కైరం కొండ బాల్‌రాజ్, సిద్దుల రఘులను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శు, కార్యవర్గ సభ్యులతో ముఖ్యఅతిధులు ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకటేశం మాట్లాడుతూ.. పద్మశాలీల సమస్యలను పరిష్కరించడానికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. . ఈ సమావేశంలో చిక్క నరసింహ, చిక్క దేవదాస్, సామల భాస్కర్ గౌడ్, శ్రీశైలం గొట్టిపాముల బాబురావు, గుర్రం పాండురంగ, పుష్పలత, భోగ గోపి, మిరియాల శ్రీనివాస్, వైకుంటం భోగశివ, మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వలస గొత్తికోయ గ్రామంలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామం వలస గొత్తికోయ గ్రామమైన బక్కచింతలపాడు గ్రామంలో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో సుమారు 46 మంది గ్రామస్తులకు వైద్య చికిత్సలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వరపీడితులను పరీక్షించి ఆరోగ్య జాగ్రత్తలు తెలిపి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరంలో హెచ్.వీ. అనసూర్య, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం నర్సమ్మ, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల దీక్షలు

### మద్ధతు తెలిపిన ముంజాల భిక్షపతి

వెంకటాపూర్, నవంబర్ 16, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని జర్నలిస్టులు పాలంపేట రామప్పలో ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని దీక్షలు కొనసాగిస్తున్నారు. వారికి మద్ధతుగా ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ జర్నలిస్టులకు మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకంగా వ్యవహరించారని, వారికి ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు బేతి సతీష్, రంగిశెట్టి రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో దివంగత జడ్పీ చైర్మన్

### జగదీశన్న కుటుంబం ఇంటింటా ప్రచారం

### కన్నీరు పెట్టుకున్న జగదీశ్ సతీమణి రమ్య

ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని మల్లంపల్లిలో దివంగత నేత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశన్న కుటుంబ సభ్యులు రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత కొన్ని నెలల క్రితం జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ గుండె పోటుతో మరణించగా, ములుగు ఎన్నికల ఇంచార్జీ సతీష్ రెడ్డి మల్లంపల్లి లో ప్రచారం మొదలు పెట్టగానే జగదీశన్న సతీమణి రమ్య భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకోగా ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మల్లంపల్లి అంటే జగదీశ్‌కు ప్రాణమని, సిఎం కేసిఆర్ ఆశీర్వదించి పంపిన ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తన భర్త జగదీశ్ కోరిక మేరకు మల్లంపల్లిని మండలంగా కేసిఆర్ ప్రకటించారని, నాగజ్యోతిని గెలిపించి సిఎంకు కానుకగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశన్న కుటుంబ సభ్యులు సత్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ నాయక్, పొదెం క్రిష్ణ ప్రసాద్, సర్పంచ్ చంద కుమార స్వామి పాల్గొన్నారు.

# ములుగులో ఐటి కంపెనీ ఏర్పాటుకు కృషిచేస్తా

### ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు ద్వారా జిల్లాలో యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తా

### బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



ములుగు, నవంబర్ 15, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గోవిందరావుపేట మండలంలోని ఫ్రూట్ ఫాం, సోమలగడ్డ, రంగాపూర్, బాలాజీ నగర్, చంద్రి గూడెం, పాపయ్యపల్లె, గాంధీనగర్, కోటగడ్డ, రాఘవపట్నం, ఇప్పలగడ్డ, మొద్దులగూడెం తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తానమని హామీ ఇచ్చారు. 20 ఏళ్లుగా ఈ ప్రాంతానికి సీతక్క చేసింది ఏమీ లేదని, సోషల్ మీడియాలో గుత్తికోయల జీవన స్థితిగతులు వివరిస్తూ ప్రచారం చేస్తూ వివిధ సంస్థల నుండి నిధులు పొందినట్లు ఆరోపించారు. ఆ డబ్బును దుర్వినియోగం చేసి, ఈ ఎన్నికల్లో ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ములుగు జిల్లాలో అభివృద్ధికి అడ్డుకట్టగా నిలిచిన కాంగ్రేస్ పార్టీని ఓడించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎన్నికల గ్యారంటీల పేరుతో కాంగ్రేస్ పార్టీ నేతలు ఓట్ల కోసం వస్తున్నారని, 3 గంటలు మాత్రమే కరంటు చాలనే వారిని నిలదీయాలని సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం సౌభాగ్య లక్ష్మీ కింద ప్రతి ఇంటికి రూ. 3 వేలు ఇచేందుకు నిర్ణయించినట్లు ఆమె వెల్లడించారు. అసైన్డ భూములకు పట్టాలు, భూమిపై పూర్తి హక్కు కల్పించడంతో పాటు, ఈ ఏరియాలోని గిరిజనేతరులకు పోడు పట్టాలందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దివంగత మంత్రి చందూలాల్ తనయుడు ధరంసింగ్ మాట్లాడుతూ తమ నాన్న చనిపోయేంత వరకు బిఆర్ఎస్ పార్టీలోనే ఉనాన్నరని, తన అన్న ప్రహ్లాద్ పార్టీకి మోసం చేసి, తన స్వార్థం కోసం బిజెపి నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు. చందూలాల్ ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి కేసిఆర్‌కు కానుకగా ఇస్తామని అన్నారు. ఈ ప్రచారంలో గోవిందరావుపేట మండల ఎన్నికల ఇంచార్జి సాంబారి సమ్మారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఆశ్రమ స్కూళ్ల నిర్వహణ..?

-పౌష్టికాహారాన్ని పట్టించుకోని నిర్వహకులు -వర్కర్‌లు పెట్టిందే తిని ఆకలి తీర్చుకుంటున్న విద్యార్థులు -పత్రికల్లో వచ్చినా పట్టించుకోని ఐటిడిఏ -ఏనాడైనా ఆశ్రమ స్కూళ్ళను సందర్శించారా ..? -ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీలో నడుస్తున్న ఆశ్రమ స్కూళ్ళు అధ్వానంగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి. ఆదివాసీ విద్యార్థులు బాగుపడేందుకు ఏర్పాటు చేసిన ఆశ్రమ స్కూళ్ళ నిర్వహణ ఏ మాత్రం బాగుపడడం లేదని విమర్శలు వస్తున్నాయి. మారుమూల గ్రామాల నుండి వచ్చి ఆశ్రమ స్కూళ్ళలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన తిండిపెట్టి మెరుగైన వైద్యం అందించి చక్కటి విద్యాభోధన చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను మంజూరు చేస్తుంది. ఏటూరునాగారంలోని ఐటిడిఏ ద్వారా దీని పరిధిలో పనిచేస్తున్నా ప్రతి మండలంలోని ఆశ్రమ హై స్కూళ్ళకు విద్యార్థుల కోసం నాణ్యమైన వంట సరుకులను పంపిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు రుచికరమైన భోజనం వండిపెట్టాల్సిన బాధ్యత నిర్వహకులపై ఉందంటున్నారు. కానీ నిర్వహకులు మాత్రం



పట్టి పట్టనట్లుగా వంట వర్కర్లపైనే వదిలేసి వీళ్ల పని వీళ్ళు చూసుకుంటున్నారు. ఉదాహరణకు తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట ఆశ్రమ స్కూళ్ళలో హెచ్.ఎం, వార్డెన్ నాలుగు రోజులుగా రాకపోవడంతో వంటవర్కర్‌లే భోజనం సమకూర్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మధ్యాహ్నం 12 గంటల సమయంలో వంట షెడ్డు వద్దకు వెళ్ళగా విద్యార్థులు నీళ్ళ చారుతోనే భోజనం తింటున్నారు. ఇదేమిటని అడిగితే కూర అయిపోయిందని హెడ్మాష్టర్ చెప్పిన వరకే తాము పెడుతున్నామని గ్రామస్తులకు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఈ విషయం ఐటిడిఏ విద్యావిభాగం అధికారులకు తెలిసింది. ఏ మాత్రం స్పందించలేదు. ఇదిలా ఉండగా మిగతా కొన్ని స్కూళ్ళలో సైతం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆశ్రమ స్కూళ్ళే కాకుండా గిరిజన హస్టల్స్‌ను సైతం అదే బాటలో నడుస్తూ పిల్లలు తినే ఆహారాన్ని పట్టించుకోవడం లేదు. సరైన విద్యాబోధన కూడా అరకొరగానే నడిపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి లేదా ఐటిడిఏ పీవో ఆశ్రమ స్కూల్‌లను సందర్శించినట్లు అయితే విద్యార్థులకు పెట్టే ఆహారం ఏ విధంగా ఉందో తెలుస్తుందంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న కొన్ని స్కూళ్ళు మాత్రమే ఈ విధంగా నడుస్తే అడవిలో నడుస్తున్న కాల్వపెల్లి, పోచాపురం, కొడిశెల, కాటాపురం, ఈ స్కూళ్ళ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తెలుస్తుందంటున్నారు. మిగతా మండలాలలో సైతం విద్యార్థులు తినే తిండి రుచికరంగా పెట్టట్లేదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బీర్సా ముండా జయంతి వేడుకలు



మంగపేట రూరల్, ప్రభాతవార్త:

వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా మంగపేట మండలంలో కోమటిపల్లి, వాగోడ్డుగూడెంలో భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అధికారులు ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు, జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాంత సంఘటన మంత్రి భగవాన్ బీర్సా ముండా గిరిజన వీరుడు మొట్ట మొదటి స్వాతంత్ర సమర యోధుడు, దేశం కోసం, హక్కుల కోసం, చట్టాలు కోసం పోరాడి సాధించిన విజయాలు గురించి మార్గదర్శనం చెయ్యడం జరిగింది. అలాగే గిరిజన మహిళలు కోసం రెండు గ్రామాల్లో మండల అధ్యక్షులు గంగా ప్రసాద్ కుట్టు మిషన్ కేంద్రాలు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ ప్రముఖ్ చౌలం సాయిబాబు, మండల ప్రముఖ్ పోలెబోయిన రత్నకుమారి, కుల పెద్దలు సున్నం బుజ్జింగ రావు, సున్నం నాగమ్మ, గట్టిపల్లి రత్తమ్మ, సున్నం సుభద్ర, కమిటీ అధ్యక్షురాలు వట్టం లక్ష్మీ, కార్యదర్శి భారతి, క్రీడా ప్రముఖ సోయం ప్రసాద్, జార సాంబశివరావు, ఏకోపద్యాయ ఆచార్య జార ఝాన్సీ, యువకులు అర్జున్, రమేష్, నవీన్, కుట్టు మిషన్ ట్రైనర్ సున్నం భవాని తదితరులు పాల్గొన్నారు.

# కూలీల కొరతతో యంత్రాల వినియోగం

## ముమ్మరంగా సాగుతున్న వరికోతలు

నడిగూడెం, నవంబర్ 16 ప్రభాతవార్త : వానకాలం వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 50శాతం మేరకు వరికోతలు పూర్తి అయ్యాయి. ధాన్యం రైతుల ఇండ్లకు చేరుతుంది. గ్రామాల్లో కూలీల కొరత కారణంగా రైతులు పూర్తిగా యంత్రాలను వినియోగిస్తున్నారు. గ్రామాల్లో రోజురోజుకు కూలీల కొరత తీవ్రమ వుతుంది. రైతులు కూడా యంత్రాలు వినియోగిస్తే తొందరగా వ్యవసాయ పనులు పూర్తి చేసుకోవచ్చు అనే ఆలోచనలో ఉన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద వరికోతలు ఊపందుకున్నాయి. వరికోతలు దగ్గర నుండి ధాన్యం ఇంటికి చేరే వరకు రైతులు యంత్రాలను వినియోగిస్తున్నారు. వాతావరణంలో మార్పు రావడం తెలికపాటి వర్షాలు కురుస్తుండటంతో యుద్ధ ప్రాతిపాదికపై వ్యవసాయ పనులు పూర్తి చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే యంత్రాలను వినియోగించక తప్పడం లేదు. ఇలా ఉండగా ఈ వానకాలంలో ధాన్యం దిగుబడి తగ్గింది. వాతావరణంలో మార్పు, వరిపైర్లకు తెగుళ్ల సోకడంతో ధాన్యం దిగుబడి తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి కేవలం 30నుంచి 35బస్తాలు మాత్రమే ధాన్యం దిగుబడి



వచ్చిందంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందని వాపోతున్నారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిపడా ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారులను ఆశ్రయిస్తున్నారు. తక్కువ ధరకు ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి నెలకొంది అంటున్నారు. దీంతో తెచ్చిన అప్పులు తీరే పరిస్థితి లేకుండా పోయింది. ఈ వానకాలం కూడా పరిస్థితులు అనుకూలించక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. యాసంగిలోనైనా పరిస్థితి అనుకూలిస్తే ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఆశిస్తున్నారు.

## 100 శాతం పోలింగ్ నమోదు అయ్యేలా చర్యలు

-కలెక్టర్ హనుమంతు



భువనగిరి ప్రభాతవార్త : మున్సిపాలిటీల పరిధిలో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన భువనగిరి మున్సిపల్ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు, రీసోర్ పర్సన్స్, సూపర్వైజర్లతో మాట్లాడుతూ.. పట్టణాలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న దృష్ట్యా ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకునేలా, వంద శాతం ఓటింగ్ కోసం క్షేత్రస్థాయిలో కార్యాచరణ ఉండాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఈనెల 21లోగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరుకు అందేలా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఏరోజు ఎక్కడ, ఎలా పంపిణీ చేసే వివరాల షెడ్యూలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలుపాలని, స్లిప్స్ తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గౌడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్ పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, ఓటరు స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీపై ప్రతిరోజు ఎన్ని పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజకవర్గం వారిగా రిపోర్టులు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు 22వ తేదీ నాడు రిటర్నింగ్ అధికారికి, అందచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రీసోర్స్ పర్సన్స్, సూపర్వైజర్లు వార్డులలో ప్రజలకు ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించాలని, ఓటు వేయడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని తెలిసేలా అవగాహన కలిగించాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికల ప్రక్రియకు సి-విజిల్ యాప్ చాలా తోడ్పడుతుందనే విషయం ప్రజలకు తెలిసేలా తమ కార్యాచరణ ఉండాలని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై బాధ్యత గల పౌరునిగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాలలో పరిష్కరించ డం జరుగుతుందనే విషయాలను వివరించాలని, సి-విజిల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జితో పరిచయ కార్యక్రమం

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టుకు నూతనంగా వచ్చిన ఏ.జయరాజు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జిని భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్స్ తో పరిచయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ.. బెంజ్ వారి యొక్క సంబంధాలు ఎప్పుడు ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు.






## మానిటరింగ్ అధికారుల పాఠశాలల పరిశీలన



బోనకల్, నవంబర్ 16, ప్రభాతవార్త

విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న తొలిమెట్టు, (ఎఫ్ఎల్ఎన్) మరియు ఉన్నతి కార్యక్రమాల అమలును పరిశీలించడానికి జిల్లా మానిటరింగ్ అధికారుల బృందంచే బోనకల్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి పాఠశాలలో కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఖమ్మం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో డైట్ కళాశాల లెక్చరర్స్ వై.జి.కే.మూర్తి, కె.సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల మరియు బోనకల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎల్ఎఫ్ఎన్ మరియు ఉన్నతి కార్యక్రమాలను విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయుల బోధనా తీరును, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎఫ్ఎల్ ఎన్ నోడల్ అధికారి దామాల పుల్లయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె. భాగ్యలక్ష్మి, సదాబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లోనూనీటి వృథా? పట్టించుకోని అధికారులు

బోనకల్, నవంబర్ 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రస్తుతం తీవ్ర వర్షాభావం వల్ల నీటిచుక్క లేక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే బోనకల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపు పగిలిపోయి ఒకరోజు మొత్తం నీటి వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. ఇలాంటి విపత్కరపరిస్థితుల్లోరాబోయే కాలంలో మంచినీటి కొరతను ఎలా తీరుస్తుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజానీకం కొట్టుమిట్టాడుతోంది. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి నీటివృథా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## హంతకునికి జీవిత ఖైదీ

భువనగిరి ప్రభాతవార్త:

తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అని కోపం, కసితో హంతకుడు. హత్యకు గురైన వ్యక్తి భార్య ముందే భర్తను అతి దారుణంగా 36 సార్లు కత్తితో పొడిచి హత్య చేసిన ఘటనలో హంతకునికి యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ సెషన్ కోర్టు జడ్జి జీవిత ఖైదీగా శిక్ష విధిస్తూ రూ.11 వేలు జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అతని భార్య కావ్యతో కలిసి 2019.01.06 తేదీన తన సొంత ద్విచక్ర వాహనం ఫ్యాషన్ ప్రో వెహికల్పైన జనగాం జిల్లా కేంద్రానికి వెళ్లి షాపింగ్ చేసి తిరిగి సాయంత్రం 5:40 గంటలకు బయలుదేరి వస్తుండగా బొలనకొండ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన దానబోయిన పరుశరాములు వెంకట్ రెడ్డి ద్విచక్ర వాహనాన్ని అడ్డగించి తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని గొడవపడి ఇనుప రాడ్డుతో తలపై కొట్టాడు. ° వెంకటరెడ్డి కింద పడిపోగా అతని భార్య కావ్య భర్తను రక్షించడానికి అడ్డు వెళ్లగా ఆమె దాడి చేశాడు. వెంటనే హంతకుడు వెంకటరెడ్డిపై దాడి చేసి కత్తితో పొట్టపైన, ఇతర భాగాలపైన విచక్షణారహితంగా 36 సార్లు పొడిచి హత్య చేశాడు. మృతుని బావమరిది రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా యాదగిరిగుట్ట జి.నర్సయ్య దర్యాప్తు చేశారు. నిందితుడిని విచారించి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ జరిమానా విధించారు.

## పెద్దికి మద్దతుగా ఎన్ఆర్ఐ ప్రచారం



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ నాయకలు శానబోయిన రాజ్‌కుమార్, పిన్నా భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ఫిల్మ్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ యూకే వ్యవస్థాపక అధ్యక్షులు అనీల్ కుర్మాచలం, ఎన్ఆర్ఐ యూఎస్ఏ అడ్వైజరీ బోర్డు చైర్మన్ తన్నీరు మహేష్‌లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖండంతరాలు దాటినా మేము తెలంగాణ ప్రాంత బిడ్డలమని, ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడే ఏకైక నాయకత్వం కేసిఆర్ ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా కేసిఆర్ పరిపాలన సాగించారు. దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రం బాగుండాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. నర్సంపేటలో పెద్ది అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ఎన్నారై బిఆర్ఎస్ యూఎస్ఎస్ పిన్నా భాస్కర్, బిందులత,, ఎన్నారై బిఆర్ఎస్ యూకే కడుదుల రత్నాకర్, గొట్టెముక్కుల సతీష్‌రెడ్డి, మధుయాదవ్, శానబోయిన రాజ్‌కుమార్, బిఆర్ఎస్ ఆస్ట్రేలియా కోరబోయిన విజయ్, సాంబరాజు, విజేందర్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23వ మండల పూజ మహోత్సవ మహాన్నదానాలు ప్రారంభం

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మశాస్త్ర అయ్య ప్పదేవాలయ ప్రాంగణంలో ఆలయసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ్‌శంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవ మహాఅన్నదానాలు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో అయ్యప్ప దేవాలయంలో ఇలాంటి సేవలు అందించే అదృష్టం అయ్యప్ప భక్తులు, స్థల దాతలు మహారాజ పోషకులు, రాజపోషకులు అన్నదాతలు నిత్య పూజ దాతలు, మాలదర స్వాములు ప్రోత్సాహమే సహకరించలని కోరుతూ రాష్ట్ర జిల్లా, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారిచ్చే మహాన్నదాన మొదటి రోజు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, తోట సంపత్‌కుమార్, గోనెల రవీందర్, తక్కల్లపల్లి యుగేందర్‌రావు, దేవుని అంజయ్య, ఇరుకు కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 25న హన్మకొండ నుండి అరుణాచలగిరికి ప్రత్యేక బస్సు

– నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మి

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

తమిళనాడు రాష్ట్రంలో అరుణాచలగిరి కార్తీక పౌర్ణమి సందర్భంగా వరంగల్ ప్రాంతీయ అధికారి జే.శ్రీలత ప్రత్యేక ఆర్టీసి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు నర్సంపేట డిపో మేనేజర్ కే.ప్రసూనలక్ష్మి గురువారం తెలిపారు. సర్వీస్ నెంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 25న రాత్రి 8గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నవంబర్ 26న ఉదయం ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోకి విఘ్నేశ్వరుని దర్శనము, మధ్యాహ్నం నెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం రాత్రి అరుణాచలం చేరుకుంటుందని ఆమె తెలిపారు. అక్కడ దర్శనం అనంతరం హన్మకొండకు చేరుకుంటుందన్నారు. పూర్తి సమాచారం కోసం 9959226047, 7382855492 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# రాజకీయ పార్టీలతో ఎన్నికల పరిశీలకుల సమావేశం

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో వివిధ పార్టీల ఉపసంహరణ అనంతరం పోటీ చేయుచున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు, వారి ఏజెంట్స్‌తో ఎన్నికల ఖర్చుల పరిశీలకులు అమీత్, ప్రతాప్‌సింగ్, ఐఆర్ఎస్, సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగరాజన్, ఐఆర్ఎస్, పోలీసుల పరిశీలకులు, రాజేష్‌కుమార్, ఐపీఎస్‌లు, నర్సంపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం నర్సంపేట రిటర్నింగ్ అధికారి కే.కృష్ణవేణి అధ్యక్షతన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వాహణ, నియమావళిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో పొలిటికల్ పార్టీ అభ్యర్థులు సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు సువిధ యాప్ ద్వారా ఎన్నికల అనుమతులు ఎలా చేయాలి అనే విషయాలను ఈ సమీక్షలో వివిధ పార్టీల ప్రతినిధులకు, ఏజెంట్లకు వివరించడం జరిగింది. పొలిటికల్ పార్టీలు ప్రతి అభ్యర్థి ఎన్నికల పరిశీలకులు నిర్దేశించిన తేదిలలో అనగా నవంబర్ 18, 22, 27 లందు వారు ఖాతాలను పరిశీలించుటకు గాను ఏ, బి, సీ మూడు రిజిస్టర్లను ఒరిజనల్ రశీదులు, ఒక జత జిరాక్స్ ప్రతులతో పరిశీలకులు నిర్దేశించిన తేదిలలో ఉదయం 10.30గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హాజరు కావాలని ఈ సమావేశం ద్వారా తెలియపరిచారు. ఈ సమావేశంలో ఏఆర్వో విశ్వప్రసాద్, జిల్లా ఎన్నికల వ్యవసాయ పరిశీలకులు సంజీవరెడ్డి, జడ్పిసీఈవో రాంరెడ్డి, సహాయ ఖర్చుల అధికారి శ్రీనివాస్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా అవగాహన కల్పించాలి

**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఇబ్బంది పడకుండా దగ్గరలో ఉన్న దావఖానను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు



చేయాలన్నారు. వంద శాతం చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు, ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తుందన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, సీహెచ్‌వో సలోమి, మంజుల పాల్గొన్నారు.

## పీజీతండా గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన



**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని పీజీతండా గ్రామపంచాయతీ రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి కల్పన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. డ్రైనేజి పల్లె ప్రకృతి వనం, వర్మికంపోస్టునును పరిశీలించారు. రైతులకు భూసారం పెంపుకోసం వర్మికంపోస్టును వాడాలన్నారు. డ్రైనేజీ కాల్వను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటిపన్నులు, ఇంటి నల్లా పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నర్సంపేట బరిలో 16మంది అభ్యర్థులు

**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాభోయే శాసన సభ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి 16 మంది అభ్యర్థులు భరిలో నిలిచారు. నామినేషన్ల అనంతరం పరిశీలన ఉపసంహరణల తర్వాత 16మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. వీరిలో భారతీయ జనతా పార్టీ తరుపున కంబంపాటి ప్రతాప్, బిఎస్‌పి పార్టీ తరుపున గుండాల మదన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ తరుపున దొంతిమాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ది సుదర్శన్‌రెడ్డి, జనశంకరావం పార్టీ తరుపున ఆరెల్లి లత, అలియన్స్ ఆఫ్ డెమోక్రసీ రాఫార్మ్‌పార్టీ తరుపున గోనె యువరాజు, ధర్మసమాజ్ పార్టీ తరుపున బానోతు శ్రీనివాస్, యుగతులసి తరుపున గుండెబోయిన రమేష్, ఎంసిపిఐయు పార్టీ తరుపున పెద్దారపు రమేష్, భారత చైతన్య యువజన పార్టీ తరుపున గుండ్రాతి వీరస్వామిలు భరిలో నిలువగా స్వతంత్రులుగా ఇమ్మడి చిన్నికృష్ణయాదవ్, పెంచాల శ్రీనివాస్, మొగిళి ప్రతాప్‌రెడ్డి, బానోతు ప్రేమ్‌లాల, పాశబోయిన శ్రీనివాస్‌యాదవ్, మొగిళిచర్ల సందీప్‌లు నిలిచారు వీరికి ఎన్నికల అధికారులు గుర్తులను కేటాయించారు.

## రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలల్లో బిఆర్ఎస్ బిజెపిలను ఓడించండి



**నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలెను ఓడించాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళీ, హైకోర్టు జస్టిస్ చంద్రమకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా జరుగు బస్సు జాతాల్లో భాగంగా నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ గెస్ట్ హౌస్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సమిష్టి పోరాటాలు త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ కేసిఆర్ ప్రభుత్వం ప్రజల సమిష్టి ప్రయోజనాలను, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలను పూర్తిగా తుంగలలో తొక్కింది. నాటి తెలంగాణ ఉద్యమ లక్ష్యం, ప్రజల ఆకాంక్షల నేపథ్యంలో నేటి తెలంగాణ పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలకు బిఆర్ఎస్ పరిపాలనలో అంతులేని విద్రోహం జరిగిందన్నారు. కేంద్రంలో మోడి బిజెపి నియంత విధానాలను, బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ ఆధునిక రాచరిక అవినీతి పరిపాలనను తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా తరస్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడి జరగభోయే ఎన్నికలలో టిఆర్ఎస్ బిజెపిలను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ వినయకర్‌రెడ్డి, హన్మేష్, పద్మజ, శంకర్, మోడెం మల్లేషం, పైడి స్వరూప, నిర్మల, సంధ్య, సౌజన్య, రాములు, గౌస్, మోడెమ్, శ్రీలత, ఈరెల్లి రాంచందర్, కొత్తపల్లి రవి, నర్సింహారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడెం లీగల్, నవంబర్ 16 - (ప్రభాతవార్త):



జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘానికి జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రత్నాకరం శ్రీనివాసరాజు, వలస కోటేశ్వరరావులు వ్యవహరించారు. అధ్యక్షుడిగా రామిశెట్టి రమేష్, జనరల్ సెక్రటరీగా దీకొండ రవికుమార్, ట్రెజరర్‌గా లగడపాటి సురేష్, మల్లికార్జున్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, సత్యనారాయణ, మహేశ్వరరావు, స్వామినాథం, రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాన్ని అందించారు.

## చట్టబద్ధమైన బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోతే సింగరేణి మనుగడకే ప్రమాదం

### - బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి

కొత్తగూడెం, నవంబర్ 16 - (ప్రభాతవార్త):



చట్టబద్ధమైన బొగ్గు బ్లాకుల వేలంలో రాజకీయ కారణాలతో పాల్గొనకపోతే సింగరేణి మనుగడకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, సింగరేణి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ట్రాన్స్ కో, జెన్కో సంస్థల నుంచి బకాయిలు వసూలు చేయాలని బీఎంఎస్ జాతీయ నేత కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సింగరేణి సీఎండీ నడిమెట్ల శ్రీధర్‌కు లేఖను పంపించారు. సంస్థ, కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వేలంలో పాల్గొనాలని అన్నారు. ఈనెల 15 నుంచి బొగ్గు మంత్రిత్వశాఖ ప్రారంభించిన బొగ్గు బ్లాకుల 8వ విడత వేలం గురించి మీ దృష్టికి ఆకర్షించాలనుకుంటున్నామని, ఈ విషయానిన అవాంఛనీయ రాజకీయం చేయడం తగదని, చట్టబద్ధమైన బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ బహిష్కరించడం వల్ల సంస్థ పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. ఈ మేరకు ఆయన వెల్లడించిన విషయాలను ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ మీడియాకు విడుదల చేశారు. సింగరేణికి చాలా లాభదాయకంగా ఉన్న కోయగూడెం కోల్ బ్లాక్3 కోల్పోయిందని, ఇది దాదాపు 119 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను కలిగి ఉందని, ఈ బ్లాక్ కోయగూడెం ఓసీ నిర్వహణకు ఆనుకొని ఉందని, ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు కోయగూడెం ఓసీ3కి ఉపయోగపడేవి, తక్కువ మూలధన పెట్టుబడితో దీనిని ప్రారంభించవచ్చని అన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి వేలంలో పాల్గొనాలని కోరారు.

## నాసా, స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టులో శ్రీచైతన్య విద్యార్థులు అర్హత

పాల్వంచ, నవంబర్ 16 - (ప్రభాతవార్త):

పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో 2023-24కు గాను నాసా వారు నిర్వహించే నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టుకు విద్యార్థులు 33 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏజీఎం జయప్రకాష్ వారిని అభినందించి నాసా కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి, నవంబరు 16 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వార్డుసభ్యుడు కమ్మగాని రమేష్ తమ్ముడు కమ్మగాని శ్రీనివాస్ మృతిచెందగా ఆయన పార్థీవదేహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలు ఆదుకుంటామని మంత్రి దయాకర్‌రావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ యాకాంతరావు, ఆరవ వార్డుసభ్యులు వీరమనేని హనుమంతరావు, కమ్మగాని నాగన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో శ్రీనివాస్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 (ప్రభాతవార్త) :



కేయూ అర్థశాస్త్ర విభాగ పరిశోధకుడు రామిశెట్టి శ్రీనివాస్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస్ "ఆగ్రో ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ ట్రైబలన ఇన్ ద తెలంగాణ స్టేట్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు యానాది అండ్ ఎరకుల కమ్యూనిటీస్" అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.రాధాకృష్ణ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తిచేశారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో అర్థశాస్త్ర విభాగ సహ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ శ్రీనివాస్‌ను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు అభినందించారు.

## ఫైన్ పాఠశాలలో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 16 (ప్రభాతవార్త) :

నయీంనగర్‌లోని ఫైన్ విద్యాసంస్థల్లో నవంబరు 14 పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ పండిట్ జవహార్ లాల్ నెహ్రూ చిన్నపిల్లలతో ఏవిధంగా మమేకమయ్యేవారు తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితరాణి నెహ్రూ గురించి కొనియాడారు. ఈసందర్భంగా విద్యార్థులు చాచాజీ వేషధారణలతో మంత్రముగ్ధుల్ని చేశారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా మారుమోగింది. అదేవిధంగా బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పాఠాలను పిల్లలకు బోధించడంలో ఉన్న కష్టసుఖాలను తెలుసుకుని ప్రతిరోజు బోధించే ఉపాధ్యాయులు ఎంత శ్రమ పడుతున్నారో దీని ద్వారా తమకు తెలిసిందని విద్యార్థులు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## పాల్వంచ వార్త

## మండల అధ్యక్షుడిగా రేస్ గుర్రం

చంద్రుగొండ, నవంబర్ 16 - (ప్రభాతవార్త):



చంద్రుగొండ మండలంలోని ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా నాయకుల సమక్షంలో ఎస్ఆర్ కేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మొత్తం 29 మంది సభ్యులు ఉండగా ఎన్నికల ఓటు హక్కు 29 మంది వినియోగించుకున్నారు. ఇరువురు అభ్యర్థులు గోపి నాయకుడు, గుర్రం సురేష్‌బాబు పోటీలో నిలబడగా గోపినాయుడుకు 12 ఓట్లు పోలయ్యాయి. సురేష్‌బాబుకు 17 ఓట్లు రావడంతో మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ హనుమ, కోశాధికారిగా బండ్ల నాగరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మారుతి ప్రకాష్, కేసరి సుధాకర్‌రెడినడ, వనచర్ల రామకృష్ణరావు, బల్లెం అనీల్, పంపన రమేష్, శవడం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వ్యక్తిని కొట్టి గాయపర్చిన కేసులో ముగ్గురిపై కేసు నమోదు

చంద్రుగొండ, నవంబర్ 16 - (ప్రభాతవార్త):



మండలంలోని తుంగారం పంచాయతీ సుంకరబంజర్ గ్రామంలో వ్యక్తిని కొట్టి గాయపర్చిన కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్సై మాచినేని రవి అన్నారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... సుంకరబంజర్ గ్రామానికి చెందిన మాలోత్ మంగీలాల్‌పై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బుధవారం రాత్రి క్షతగాత్రుడు మద్యం సేవించి వీరన్నతో గొడవ పడ్డాడు. ఈ గొడవలో వీరన్న, అతని భార్య దివ్య, వీరన్న తల్లి రాణిలు కలిసి మంగీలాల్‌ను కొట్టారు. వీరన్న కత్తితో మంగీలాల్‌ను గాయపర్చాడు. మంగీలాల్‌పై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## మొబైల్ అందజేత

కొత్తగూడెం క్రైం, నవంబర్ 16 - (ప్రభాతవార్త):

తనకు దొరికిన మొబైల్ కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చాడు ఓ ఆటో డ్రైవర్. కొత్తగూడెంకు చెందిన ఆటో డ్రైవర్ ప్రేంకుమార్ తనకు మొబైల్ దొరికిందని ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఆ మొబైల్‌ను ట్రేస్ చేసి కానిస్టేబుల్ తాటి రాజేష్‌గా గుర్తించి ఆ మొబైల్‌ను కానిస్టేబుల్‌కు అందజేశారు.

# పిచ్చి ప్రేలాపనలు చేసే పొంగులేటికి ప్రజలే బుద్ధి చెబుతారు

**-పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి**

**-పొంగులేటికి దమ్ముంటే చంద్రబాబు అరెస్టును ఖండించాలి : బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్**

**-కందాళ మంచి వ్యక్తి : మాజీ మంత్రి సంభాని**



**నేలకొండపల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త:** పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేసే కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఎవరు గుత్తేదారో మీడియా ముందుకు రా.. తేల్చుకుందాం అని ఆయన సవాల్ చేశారు. నువ్వు ఒక్కటి మాట్లాడితే నేను వంద మాట్లాడగలను అని ఆయన హెచ్చరించారు. ఎవ్వరెన్ని మాట్లాడినా పాలేరు నియోజకవర్గంలో గెలిచేది తానేనని, వార్ వన్‌సైడ్ అని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లిలోని కందాళ క్యాంప్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ అబద్దపు మాటలు చెప్పాలంటే నీకన్నా ఎక్కువ మాట్లాడుతానని ఆయన అన్నారు. ఏ పార్టీని కానీ వ్యక్తిని కానీ తిట్టాల్సిన అవసరం తనకు లేదన్నారు. లీడరయిన వ్యక్తి హుందాగా మాట్లాడాలని ఆయన చెప్పారు. ఎలక్షన్‌ల కోసం ఓట్ల కోసం నాకు అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో రూ.800 కోట్లతో సిసిరోడ్లు వేయించానని ఆయన చెప్పారు. నన్ను గుత్తేదారు అంటున్న శ్రీనివాసరెడ్డి నువ్వు చేసేది ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2009 నుంచి తాను ఒక్క వర్క్ కాంట్రాక్ట్ పని కూడా చేయలేదని, నువ్వు ఇప్పటికి గుత్తేదారుగానే ఉన్నావని ఆయన అన్నారు. నువ్వు ఎక్కడికి వస్తావో చెబితే నేను అక్కడికి వస్తా నీకు ఎక్కడెక్కడి నుంచి డబ్బులు వస్తున్నాయో తేల్చి చెబుతానని ఆయన అన్నారు. పాలేరు ప్రజల బలం తనకే ఉందని, తానే అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపిగా ఉన్నప్పుడు పాలేరు నియోజకవర్గంలో తట్టెడు మట్టికూడా పోయ లేదని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంను టూరిస్ట్ ప్లేస్‌గా అనుకుంటున్నారని, సైబీరియా కొంగల్లా వచ్చి పోదామని అనుకుంటున్నారని, పాలేరు ప్రజలు అమాయకులు కాదవని ఆయన చెప్పారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.78 కోట్లతో పాలేరు పాత కాలువను ఆధునీకరించింది తెలంగాణ ప్రభుత్వమని ఆయన చెప్పారు. 2014లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆస్తి ఎంత, ఇప్పుడు ఎంత అని ఆయన ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి దమ్ముంటే చంద్రబాబునాయుడు అరెస్టును ఖండించాలని ఆయన అన్నారు. ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని ఆయన చెప్పారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తక్కువ మాట్లాడి ఎక్కువగా పని చేసే మంచి వ్యక్తి కందాళ ఉపేందరరెడ్డి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, బిఆర్ఎస్ నాయకులు సామినేని ెంటేశ్వరరావు, కాసాని నాగేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, ఎండి వాజిద్, షేక్.హుస్సేన్, గొలుసు రవి, నల్లాని మల్లిఖార్జునరావు, కోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కారుకు ఓటు.. అభివృద్ధికి చోటు

**కూలీలతో కలిసి వరికోత కోసిన ఎమ్మెల్యే అభ్యర్థి రేగా**

**కరకగూడెం,ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు కరకగూడెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో గడప గడపకు తిరుగుతూ ఎన్నిల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రోడ్డు వెంట కూలీలు వరిని కోస్తుండగా వారి వద్దకు వెళ్లి నాడు దండగ అన్న వ్యవసాయం.. నేడు పండగయ్యిందని అన్నారు.అందుకే వ్యవసా యానికి బీఆర్ఎస్ ప్రభుత్యం అంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కూలీలతో కలిసి వరికోతకోసారు.కారు గుర్తుకు ఓటు వేయాలని అడిగారు.



# ఎంపీ వద్దిరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**కొత్తగూడెం, నవంబర్ 16 – ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని 23, 33 వార్డుల్లో 250 కుటుంబాలు, ఇంచార్జి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎడవల్లి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదు

**- బీఆర్ఎస్‌కు తిరుగులేదు... వనమాకు ఎదురులేదు**

**- కంటి ముందు అభ్యర్థి... ఇంటి ముందు అభివృద్ధి**

**- సంక్షేమ పథకాలే నా విజయానికి నాంది**

**- ఏజెన్సీ తండాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం**

**- మండలంలో వనమా విస్తృత ప్రచారం**



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 16 – ప్రభాతవార్త:** "బీఆర్ఎస్‌కు తిరుగులేదు... వనమాకు ఎదురులేదు... వనమా గెలుపు నల్లేరుపై నడకే... కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి... సంక్షేమ పథకాలే విజయానికి నాంది..." అంటూ ఏజెన్సీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం హోరెత్తింది.. ప్రజలంతా వనమాకు బ్రహ్మరథం పడుతున్నారు. ఎక్కడికి వెళ్లినా ఆప్యాయంగా పలకరించే వారే... నేను మీ వనమా... అంటూ ఆయన ప్రసంగం ప్రారంభించగానే ప్రజలంతా చప్పట్లు కొడుతూ మీరే రావాలి... మీరే కావాలి... మాకు తోడుగా మీరే ఉండాలంటూ చప్పట్లతో తమ మద్దతు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని,ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపారు... ఇలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన, చేస్తున్న, అమలు చేసిన పథకాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించడంతో ప్రజలంతా కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించుకుంటామని జై... వనమా... జైజై వనమా... జై కేసీఆర్... జైజై తెలంగాణ అంటూ నినదించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది. వందలాది మంది ప్రజలతో కలిసి ఆయన గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మండలంలోని రేగళ్ల, బంగారు చెలక, పునుకుడు చెలక, మైలారం తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పూలు చల్లుతూ వనమాకు స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, గిరిజన నృత్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. తన తోడల్లుడు ఎడవల్లి కృష్ణతో కలిసి గ్రామాల్లో తిరిగారు. ఏజెన్సీ ప్రాంతాలైన బంగారుచెలక, ఉల్వనూరులకు రోడ్డు వేయించిన ఘనత తనదేనని, తనకు మళ్లీ



గెలిపిసేనత సేవకుడిలా పనిచేస్తానని, అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని వనమా అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇప్పించామని, దళిత బందు, రైతుబందు, బీసీ, మైనార్టీ బందులతో పాటు షాదీముబారక్, కల్యాణలక్ష్మీ లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మాతా, శిశు మరణాలు సంభవించకుండా చూడాలి

**-ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు కావాలి**

**-మణుగూరు మండలంలో పల్లె దవాఖానలను సందర్శించిన డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 16 :** ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు కావాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చూ డాలని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష అన్నారు. ఆమె గురువారం మణు గూరు మండలం కూనవరం. మున్సిపాలిటీలో రాజుపేట గ్రామంలోని పల్లె దవాఖానలను సందర్శించి రికార్డులను, ఈడీడీ క్యాలండర్ పరిశీలించారు. అనంతరం మణుగూరు పీహెచ్‌సీ నందు అసంక్రమిత వ్యాధులపై ఎఎన్ఎంలకు నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సంతర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పల్లె దవాఖానలో 30 సంవత్సరాల వయస్సుపై బడిన వారికి సుగర్, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన, డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంతి రావు, డాక్టర్ సంకీర్తన, డీపీవో దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం**
**సిపిఐ బలపర్చిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**కైకొండాయిగూడెం కార్పొరేటర్‌తో పాటు వెయ్యి కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**




**ఖమ్మం రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త**
రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మన ఓట్లపై గెలిచి జల్లుకున్న కుంకాలు ఆరకముందే పార్టీ ఫిరాయించడమే కాకుండా దౌర్జన్యంగా ఈ విధంగా ఇబ్బందులు కలిగించడం దుర్మార్గమన్నారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కైకొండాయిగూడెం 1 డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, సుమారు వెయ్యికిపైగా కుటుంబాలు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ తనకు చెబుతున్న ఒకే ఒకనక మాట తమపై ఇష్టానుసారంగా అక్రమ కేసులు బనాయించినట్టుగా తెలుపుతున్నారని అన్నారు. డిసెంబర్ 9న రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కేసుల విషయంపై తాను, తుమ్మల, భట్టి అనేక వేదికలపై కార్యకర్తలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట, చేసిన వాగ్దానాలను ఒక్క అడుగఉ కూడా వెనక్కి వేసేది లేదన్నారు. విచారణ చేయించి అక్రమ కేసులు అన్నింటిని ఏ విధంగా డ్రాప్ చేయించాలో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా 12 రోజుల మాత్రమే సమయం ఉందని, కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తుమ్మలను, పాలేరులో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మీ పరిచయాలను బట్టి బంధువులు, ఫ్రెండ్స్, శ్రేయాభిలాషులతో మాట్లాడి కాంగ్రెస్‌కఉ ఓట్లు వేయించే ప్రయత్నం చేయాలన్నారు. తుమ్మల మాట్లాడుతూ నా అభిమతం ఎపుడూ అభివృద్ధిని, గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తనకు ఇష్టం ఉండదన్నారు. రాజకీయాలు విధాన పరంగా ఉండాలే తప్ప దాడులు చేసుకునే విధంగా ఉండకూడదన్నారు. మంచి రోజులు రాబోతున్నాయని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. పొంగులేటి, తుమ్మల వేరు కాదని, తామిద్దరూ ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రారెడ్డ శ్రీ చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్, జిల్లా నాయకుడు బాలసాని లక్ష్మి నారాయణ, మండల నాయకులు కన్నెటి వెంకన్న, బైరు హరినాథ్‌బాబు, మద్ది వీరారెడ్డి, బోడ వీరన్న, స్థానిక నాయకులు నాగాటి రాజు, భూక్యా ఉపేందర్, శీలం వెంకన్న, సిహెచ్. వీరాస్వామి, అక్కి రామయ్య, పందుల శివారం రామయ్య, నాగయ్య, ఎల్ వెంకన్న, సంపెట ఉపేందర్, గిరి, గంగావత్ శ్రీనివాస్, షేక్ సబీక్, బి.అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన జగ్మల్‌తండా వాసులు

**ఖమ్మం రూరల్/కూసుమంచి, ప్రభాతవార్త, నవంబర్ 16**
కూసుమంచి మండలం, లోక్యాతండా పంచాయతీ, జగ్మల్‌తండాకు చెందిన గిరిజనులు అధికార బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. తండాల్లోని సుమారు 50కి పైగా కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడియా సెట్రామ్ నాయక్, జిల్లా నాయకులు పెండ్ర అజయ్య, వార్డు మెంబర్ జర్పుల వెంకన్న ఆధ్వ ర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ పొంగు లేటి ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ చేరిన వారందరికీ పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**లోక్యాతండా నుండి 10 కుటుంబాలు :**
కూసుమంచి మండలం లోక్యాతండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడియా రాజుతో పాటు మరో పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఎన్నికల పరిశీలకులతో డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సమీక్ష

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 16 – ప్రభాతవార్త:**
జిల్లాలోని ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయల్ అధ్యక్షతన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాకు సరిహద్దు ప్రాంతాలైన చట్టి, అశ్వారావుపేట చెక్‌పోస్టుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనంతరం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సంజీబ్‌కుమార్ పాల్ మాట్లాడుతూ... తాను ఇల్లెందు నియోజ కవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశామని, అక్కడ విద్యుత్, మంచినీరు, వికలాంగులకు, వృద్ధులకు ఓటింగ్ వేసే సౌకర్యాలను పరిశీలించానని అన్నారు. సంబంధిత పోలింగ్ అధికారులకు ఓటరు సమాచార స్లిప్పులు విధిగా అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పినపాక, ఇల్లెందు పరిశీలకులు హరికిషోర్, కొత్తగూడెం పరిశీలకులు కమల్ కిషోర్, అశ్వారావుపేట, భద్రాచలం పరిశీలకులు గణేష్, పినపాక, భద్రాచలం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సంజీబ్‌కుమార్ పాల్, పోలీస్ అబ్జర్వర్‌లు స్వప్నశేఖర్, జయంత్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవాలి




**-పాత్రికేయుల సమావేశంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా నాయకులు**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించి ప్రజలను ఆదుకోవాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా నాయకులు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. అవకాశాలు కల్పించాలని, ప్రత్యేక బోర్డుతో నైపుణ్యం కల్పించి, స్థానిక కోటా కింద పరిశ్రమల్లో చేర్పించాలని, నాణ్యమైన విద్యను అందించడంలో రాష్ట్రం 35వ స్థానంలో ఉందని అన్నారు. అత్యున్నత స్థాయి ప్రమాణాలతో పాఠశాలలను నిర్మించి ఉచితమైన నాణ్యమైన, శాస్త్రీయ విద్యను కేంద్రం అందించాలని, దానికి అనుగుణంగా రాష్ట్రంలో 30 శాతం బడ్జెట్ కేటాయిం చాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని అన్నారు. ప్రపంచ స్థాయి నాణ్యమైన వైద్యం అందరికి అందించాలని, దానికై రూ.3లక్షల మందికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని, ఇళ్ళు లేని వారందరికి గృహ వసతి కల్పించాలని కోరారు. ఇంటి స్థలంతో పాటు రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ హక్కును కల్పించాలని, లేని యెడల నిరుద్యోగులందరికి గౌరవప్రదమైన నిరు ద్యోగ భృతి ఇవ్వాలని పేర్కొన్నారు. నిత్యా వసరాల సరుకుల ధరలను అరికట్టాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 12 రకాల వస్తువులను చవకగా ఇవ్వాలని, మహిళలపై అత్యాచారాలు, దాడులు అరికట్టాలని అన్నా రు. ప్రత్యేక విచారణ ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి శిక్షించాలని అన్నారు. విచ్చలవిడి సంస్కృతిని అరికట్టాలని, మహిళలకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తున్న సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా చట్టం తేవాలని, సరళీకృత, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని వృద్ధాప్య పెన్షన్‌లు కనీస వేతనంలో సగం ఇవ్వాలని, ధరణిలో లొసుగులను, సమస్యలను గుర్తించి నిపుణులతో కమిటీ వేసి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, గుర్రం అచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు, సీ.వై. పుల్లయ్య, జీ.రామయ్య, ఆవుల అశోక్, సీ.హెచ్.శిరోమణి, టీ.ఝాన్సీలక్ష్మీ, ఎన్. ఆజాద్, వీ.వెంకటేష్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఓటరు స్లిప్పు పంపిణీ

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 16 – ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం లోని పోలింగ్ కేంద్రం నంబర్ 72 ప్రియదర్శిని పాఠశాలలో ఓటుహక్కు కలిగిన సందర్భంగా (నవభారత్ ఎదురుగా) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆలకు ఐడీవోసీ కార్యాలయం లోని ఆమె నివాసం లో బీఎల్‌వోలు గురువారం పోలింగ్ సమాచార స్లిప్పును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ఓటరు స్లిప్పు వెనుక బార్ కోడ్ ఉం టుందని, స్కానింగ్ చేస్తే పోలింగ్ కేంద్రం సమాచారం తెలుస్తుందని అ న్నారు. రానున్న 3 రోజుల్లో పోలింగ్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ కాశి విశ్వేశ్వర స్వామివారికి రుద్రాభిషేకం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**
రామాలయం సమీపంలో శిల్పినగర్‌లో ఉన్న వేదమాత గాయత్రి అమ్మవారి ఆలయంలో గురువారం కార్తీక శుద్ధ తదియ సందర్భంగా శ్రీ కాశి విశ్వేశ్వర స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారి దర్శనం ఏర్పాటు చేశారు. దీనిలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు.




## ఎన్నికల నిర్వహణపై అవగాహన

*పినపాక, నవంబర్ 16, ప్రభాతవార్త*

పినపాక జూనియర్ కళాశాలలో గురువారం ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శేషుబాబు అధ్యక్షతన మాక్ పోలింగ్ నిర్వహించాగా ఈ కార్యక్రమంలో నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయగా మిగిలిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు జరపగా అత్యధిక ఓట్లు సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యేగా ప్రకటించారు. ఎంపిడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదిరి ఎన్నికల నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. స్లీప్ 2023 ఆధ్వర్యంలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ బీమాతో ఇంటింటికి ధీమా

*అశ్వాపురం,నవంబర్16,ప్రభాతవార్త.*



కేసీఆర్ బీమాతో ఇంటింటికి ధీమా అని,కేసీఆర్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు శ్రీ రామరక్ష అని ప్రభుత్వవిప్ బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి రేగా కాంతారావు అన్నారు.గురువారం ఆయన మండలపరిధిలోని మల్లెలమడుగులో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ళలో కేసీఆర్ హాయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని,కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందుతున్నాయని నియోజకవర్గంలో తాను అనుకున్న దానికన్నా ఎక్కువ అబివృద్ధి జరిగిందని మరోమారు కారు గుర్తుకు ఓటువేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని అభ్యర్దించారు.



## స్వేచ్ఛాయుత పోలింగ్ నిర్వహణకు పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

*అశ్వాపురం,నవంబర్16,ప్రభాతవార్త.*




ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు సురక్షిత స్వేచ్ఛాయుత శాంతియుత వాతావరణంలో నిర్వహి స్తామని ప్రజలకు భరోసా కల్పించేందుకు గురువారం మణుగూరు సబ్‌డివిజనల్ పోలీసులు సీఐ రవీందర్ నేతృత్వంలో మొండికుంట నుండి మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాకబంజర మీదుగా ఆనందాపురం వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంలాంటిదని మీకు నచ్చిన వ్యక్తికి మీరు ఓటు వేసుకునే అధికారం మీకు వుందని మిమ్ములను ఎవరైనా బెదిరించినా ప్రలోభపెట్టినా భయభ్రాంతులకు గురిచేసినా 100కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ళబయ్యారం సీఐ శివప్రసాద్ అశ్వాపురం కరకగూడెం ఏడూళ్ళబయ్యారం ఎస్సైలు సురేష్ రాజారాం సురేష్ ఏఎస్సై రాంకీ యాదవ్ టిఎస్ఎస్పి సిఐఎస్ఎఫ్ బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవయవ దానం సామాజిక బాధ్యత

**-60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్**

ప్రభాతవార్త- సుబేదారి:



అవయవ దానం సామాజిక బాధ్యతని 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ భాస్కర్ అన్నారు. బుధవారం హనుమకొం కాలోజి సెంటర్ సమీపంలో ఉన్న యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కిడ్నీడతో బాధపడే రోగులు డయాలసిస్ చేసుకునే బదులు కిడ్నీ మార్పిడి చేసుకోవడం శ్రేష్టమని ఆయన సూచించారు. అవయమ దానం మానవ జన్మలో అతి పుణ్యమైన దానంగా ఆయన అభివర్ణిఇంచారు. బ్రతికిన వ్యక్తులే కాక చనిపోయిన వ్యక్తుల నుండి కూడా అవసరమయ్యే అవయవాలు ఇతర వ్యక్తులకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. డయాలసిస్ పేరుతో వేల రూపాయలు ఖర్చు చేసే కంటే కుటుంబ సభ్యుల్లో కానీ ఇతర వ్యక్తుల్లో ఎవరైనా దాతలు కిడ్నీ దానం చేస్తే సదరు వ్యక్తికి మరో జన్మను ఇచ్చిన వారమవతూమని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని డయాలసిస్ బాధితుడు కిడ్నీ మార్పిడి బాధితులతో పాటు గుండె జబ్బుల భారిన పడిన బాధితులకు చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ వందల మంది రోగులకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి ఆర్ధిక సహాయం అందించడం జరిగిందన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి టెస్టులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.దశరథ్ అంజనేయులు, మార్కెట్ విభాగం తదితరులు పాల్గొన్నారు.

## ఇక హోరే.. ముగిసిన నామినేషన్ ఉపసంహరణ

**చివరి రోజు ఉపసంహరించకున్న 8 మంది**

**పరకాల బరిలో 28 మంది అభ్యర్థులు**

పరకాల, ప్రభాతవార్త:

శాసనసభ ఎన్నికల నేపద్యంలో భాగంగా కొనసాగిన నామినేషన్ ఉపసంహరణ ఘట్టం బుదవారంతో ముగిసింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి నామినేషన్లు ధాఖలు చేసిన అభ్యర్థుల్లో 8 మంది చివరి రోజు తమ నామినేషన్ దాఖలు చేయగా అందులో పత్రాలు సరిగా లేని ఐదుగురి నామినేషన్‌లు స్క్రూటినీలో తిరష్కరణకు గురయ్యాయి. బుదవారం 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి వద్ద ఉపసంహరించుకున్నారు.బరిలో 28 మంది అభ్యర్థులు మిగిలిన తరుణంలో అభ్యర్థులు గుర్తులు కెటాయించారు.డిసెంబర్ 3న ఎన్నికలు నిర్వహించనున్న నేపద్యంలో ఇప్పటి నుంచి ఈ నెల 28 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చని రిట ర్నింగ్ అధికారి శ్రీనివాస్ స్పష్టం చేశారు.ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 19 గంటల వరకు ప్రచారం చేయాల్సి ఉంటుందన్నారు.

## పని చేసే మహిళలకు రక్షణ కల్పించాలి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 16:*



ప్రభుత్వ, ప్రైవేటు అఫీసుల పరిధిలోని అన్ని కార్యాలయాలు, పరిశ్రమలు, కంపెనీలలో పని చేసే మహిళలకు రక్షణ కల్పించాలని సీడీపీవో పద్మావతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాయలంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ అధ్వర్యంలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మహిళల పై లైగింగ వేదింపుల నిరోధక చట్టం 2013పై కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికి చట్టం పట్ల అవగాహన కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులు రక్షణతో పని చేసే వాతావరణాన్ని కల్పించే బాధ్యత యజమాన్యా నిది అని అన్నారు. అదే విదంగా ఎమ్‌పీయూపీఎస్ స్కూలో, కిశోర బాలికలు, బాలురులకు చట్టాలపై హెల్ప్ లన్ నెంబర్ 181,100,1098లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, డీహెచ్‌ఈడబ్ల్యు సునీత, సఖ, నాగమణి పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదానం ప్రారంభం

*చౌటుప్పల్, నవంబర్ 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం పలువురు అయ్యప్ప గురు స్వాములు, భక్తులు అయ్యప్ప మాలాదారణ గావించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏటా నిర్వహించేలా నిత్య అన్నదానం, సన్నిదానాన్ని ప్రారంభించారు. ఆలయంలో ఈ నెల 16 నుంచి వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ వరకు నిత్యం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని, అయ్యప్ప మాలాదారణ చేసిన భక్తులకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతమని ఆలయ కమిటీ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా అన్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, ఆలయ మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, గురుస్వాములు తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మెండె మల్లేశం, సుక్క సుదర్శన్, పోలుదాసు నరేష్, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

## సెంట్రల్ పోలీస్ బలగాలతో కవాతు

*చండూరు,16నవంబర్,ప్రభాతవార్త:*



ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల దృష్ట్యా చండూరు మండలంలో సెంట్రల్ పోలీస్ బలగాలతో గురువారం చండూరు సిఐ కోటయ్య, ఎస్ఐ ఉప్పు సురేష్‌లు కవాతు నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రజలు భయాంధోళనలకు గురికాకుండా ఎలాంటి ఆంధోళనలు చెందకుండా నిర్భయంగా ఎన్నికల్లో పాల్గొనాలని , ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని చామలపెల్లి, గుండ్రపల్లి, దోనిపాముల పుల్లెంల గ్రామాలలో సెంట్రల్ పోలీసులతో కవాతు నిర్వహించారు.

# కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

## -ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపెడుతాం-మానుకోట నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు



మహబూబాబాద్, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని బాబునాయక్‌తండా, మంగలికాలనీ, రెడ్డిబజార్‌లలో ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సతీమణి ఉమామురళీనాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపెడుతామని అన్నారు. నేను గతంలో మున్సిపల్ చైర్మన్‌గా విధులు నిర్వహించే సమయంలో మహబూబాబాద్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్‌పార్టీదే అని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న పాలకులు గతంలో నేను చేసిన అభివృద్ధిని చూపెడుతూ తామే చేశామని చెప్పుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిలను ప్రతి ఇంటికి తిరిగి ప్రజల్లో చైతన్యం చేస్తూ అవగాహన కల్పించడం జరుగిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్ని అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫి ఏకకాలంలో చేస్తామన్నారు. ఆర్టీసీలో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. 200యూనిట్ల వరకు ప్రతి ఇంటికి ఉచిత కరెంట్ అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ప్రతి ఒక్కరికి రూ.2500చొప్పున అందజేస్తామన్నారు. రైతుభరోసా కింద రైతులకు, కౌలురైతులకు ఏకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు క్వింటాల్‌కు రూ.500బోనస్, ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇల్లు, చేయూత కింద నెలవారి పెన్షన్ రూ.4వేలు, యువ వికాసం కింద రూ.5లక్షల విద్యాభరోసా కార్డు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రచారానికి మద్ధతుగా సిపిఐ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలు స్వచ్ఛందంగా భారీసంఖ్యలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. రాక్షస పాలన నుండి విముక్తి పొందాలంటే మీరందరు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, నీరుటి సురేష్, సిపిఐ నాయకులు చిదిరాల జ్ఞానేశ్వర్, కాంగ్రెస్‌పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు స్వర్ణలత, కవిత, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆపద సమయంలో డయల్100ను సంప్రదించాలి




మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

మహిళలు, విద్యార్థినిలు ఆపద సమయంలో డయల్ 100కు డయల్ చేయాలని షీ టిం ఎస్సై సునంద తెలిపారు. గురువారం స్థానిక నలంద జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ ఆదేశానుసారం, అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సోషల్‌మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని సూచించారు. తమ ఫొటోలను ఎవరికి పంపరాదని వాటిని అడ్డుపెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉందని అన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా షీ టీమ్‌కు పిర్యాదు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, బాధితులు షీటిమ్ ఆఫీస్‌కు రాలేని పరిస్థితిలో వాట్సప్ నెంబర్లు 8712656935, 7901142009 లను సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ డొలి సత్యనారాయణ, ప్రిన్సిపల్ శ్రీపాల్‌రెడ్డి, కృష్ణప్రసాద్, అద్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా నిమ్మల ఇందిర



నాగార్జునసాగర్, నవంబర్ 16, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ఎవరు ఎన్ని ఇబ్బందులు, కుట్రలు చేసిన పార్టీని వీడనని నందికొండ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మకాయ ఇందిరా కొండయ్య స్పష్టం చేశారు. గురువారం ఆమె నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొంతకాలంగా తనపై కొందరు కుట్రలు కుతంత్రాలు చేస్తున్న భయపడేది లేదని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో ఇక్కడ ఉన్నానని బడుగు బలహీన వర్గాలకొరకు టిఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. బంగారు తెలంగాణ కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.

## మహిళా ఆత్మహత్య

నాగార్జునసాగర్, నవంబర్ 16, ప్రభాతవార్త:

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో గురువారం ఉదయం ఒక మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుందని నాగార్జునసాగర్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రచారం బండి అరుణ భర్త వెంకటరాములు, వయస్సు 31, అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు ఉదయం ఏడు గంటలకు సమాచారం అందించారు. భర్త అనుమానించడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఒకకుమార్తె ఉన్నది. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి దాసరి నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాగర్ చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత

నాగార్జునసాగర్, నవంబర్ 16, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వద్ద గురువారం ఆంధ్ర నుండి తెలంగాణకు వస్తున్న ఇద్దరు వ్యక్తుల నుండి రూ. 1,31,000లు నగదును పట్టుకున్నట్లు విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు.

### నిబంధనలు ఉల్లగించినందుకు కేసు నమోదు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి, నిబంధనలు ఉల్లఘించినందుకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ సంపత్ తెలిపారు. పైలాన్ కాలనీకి చెందిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, హిల్‌కాలనీకి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ ఆదాస్ విక్రంపై కేసు నమెదు అయినట్లు తెలిపారు.

## ఓటరు పోల్ స్లిప్‌ల పంపిణీ



మహబూబాబాద్, నవంబర్16, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబందించి ఓటర్లకు గురువారం ఓటర్లకు పోల్ స్లిప్‌లను బిఎల్‌వో స్నేహబిందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 241బూత్‌స్థాయిలో పోల్‌స్లిప్‌లతో పాటు ఓటరు గైడెన్స్ బుక్‌లను ఓటర్లకు అందజేశారు. బూత్‌లెవల్‌లో ఇంటింటికి తిరిగి ఓటరుస్లిప్‌లను అందజేసి వారి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు పాల్గొన్నారు.,

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



మరిపెడ, నవంబర్16, ప్రభాతవార్త

ఈ నెల 21న ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రానున్నందున అందుకు తగ్గట్టుగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుతో కలసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభా ప్రాంగాణం విశాలంగా ఉండాలని, హెలిపాడ్ సమీపంలో ఎలాంటి ఎత్తైన చెట్లు లేకుండా చూడాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో సిఎం సభను ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఈ పరిశీలనలో ఎస్సై పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడి

గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్నకిష్టాపురం పంచాయితీ మంగలీ తండా గ్రామంలో నాటుసారా నడుపుతున్న స్థావరాలపై గురువారం పోలీస్‌సిబ్బందితో దాఢులు నిర్వహించినట్లు ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగలితండా గ్రామంలో నడుపుతున్న ప్రభుత్వ నిషేదిత గుడుంబా స్థావరాలపై దాఢులు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా 400లీటర్ల బెల్లంపానకంను ద్వంసం చేసి 10లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకోవడం జరిగిందని, సంబందిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని పెర్కొన్నారు. ప్రభుత్వ నిషేదిత గుడుంబా తయారు చేసిన, అమ్మచూపినా చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, తదితరులున్నారు.




# అశ్వారావుపేట నియోజకవర్గంలో మహిళ ఓటర్లే అధికం

## నియోజకవర్గ ఓటర్లు 1,55,961

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):
అశ్వారావుపేట నియోజకవర్గ ఓటర్ల ఫైనల్ జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారి గురువారం విడుదల చేశారు. కాగా ఈ జాబితాలో మొత్తం 155961 మంది ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. పురుషులు 76193 మంది కాగా స్త్రీలు 79761 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారు. ఇక నియజకవర్గంలోని మండలాల వారీగా చూస్తే అత్యధిక ఓటర్లు అశ్వారావుపేట మండలంలో ఉండగా తక్కువ సంఖ్యలో ఓటర్లు అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉన్నారు. అశ్వారావుపేట మండలంలో మొత్తం 45765 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 22287, స్త్రీలు 23473, ఇతరులు ఐదుగురు ఉన్నారు. దమ్మపేట మండలంలో పురుషులు 20918, స్త్రీలు 22508, ఇతరులు ఒకరు కాగా మొత్తం ఓటర్లు 43427 మంది. ములకలపల్లి మండలంలో పురుషులు 13326, స్త్రీలు 13741, చంద్రుగొండలో పురుషులు 11431, స్త్రీలు11715, అన్నపురెడ్డిపల్లి మండలంలో పురుషులు 8231, స్త్రీలు 8324 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంతో పాటు మండలంలోని అన్ని మండలాల్లో పురుషుల ఓట్లు కంటే స్త్రీల ఓట్లు ఎక్కువ ఉండటం గమనార్హం.

# బిఆర్ఎస్‌కు మద్దతిస్తున్నట్లు వస్తున్న వార్త అవాస్తవం



దమ్మపేట, నవంబర్ 16 (ప్రభాతవార్త):
చంద్రబాబు నాయుడు పేరుతో బిఆర్ఎస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్త అవాస్తవమని మండల టిడిపి నాయకులు ఖండించారు. గురువారం మీడియా సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ ఫేక్ లెటర్‌ను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ట్రోల్ చేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని అన్నారు. ఇది మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఈ లెటర్ క్రియేట్ చేసిన వారిపై పోలీసుకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, చందా సుబ్బారావు, నండమూరి నాగు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి 18వ మండల మహోత్సవం

భువనగిరి (ప్రభాతవార్త):
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి తిరుపతి వాస్తవ్యులు వారి కుమారులు బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ప్రధాన తాంత్రివర్యులు ఆశీస్సులతో ఆలయ నిత్య అర్చకులు నరేందర్ శర్మ పర్యవేక్షణలో 18వ మండల మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, ఉదయాస్తమాన పూజలు, నవాభిషేకాలు, వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, నిత్యపూజ, గోపూజ, ధ్వజ రోహపూజ, మహా సుదర్శన హోమం బ్రహ్మశ్రీ శివ కిరణ్ శర్మ చండీ ఉపాసకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, మాజీ



చైర్మన్ అయిత రాములు, మంచాల ప్రభాకర్, గణపతి హోమం దాతలు మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, చీకటి మల్ల రాములు, ఉపేష్ చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీలకు సేక్రేడ్ హార్ట్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

మోత్కూర్ (ప్రభాతవార్త):
ఉమ్మడి నల్గొండ జిల్లా పుట్‌బాల్ స్కూల్ గేమ్స్ సూర్యపేట జిల్లాలో





జెడ్పిహెచ్ఎస్ నడిగూడెంలో ఈ నెల 15వ తేదీన జరిగిన పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మున్సిపాలిటీకి చెందిన సేక్రెడ్ హార్ట్ హై స్కూల్‌లో చదువుతున్న బి.అర్జున్, ఓ.శివ స్వామి విద్యార్థులు సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం.థానయ్య, పిఈటి మోత్కూర్ యాదయ్య, చాంద్ పాషాలు తెలిపారు. ఈనెల 17,18,19 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

తుర్కపల్లి (ప్రభాతవార్త):



చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుర్కపల్లి మండలం బద్దు తండా గ్రామ పరిధిలోని మామిడి తోటలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబం సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఒర్సు ఎల్లం(27) గ్రామంలో కూలి పని చేస్తూ జీవనం సాగించేవాడని, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక బద్దతండ గ్రామ పరిధిలోని మామిడి తోటలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతపై కళాజాత



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 16 (ప్రభాతవార్త):
మండలంలోని పేరాయిగూడెంలో ఓటుహక్కు ప్రాధాన్యతపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం కళాజాత కార్యక్రమం నిర్వహించింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఈనెల 30న జరుగు అసెంబ్లీ ఎన్నికలలో మద్యానికి, ప్రలోభాలకు గురికావద్దని,ఓటును అమ్ముకోవద్దని ఓటు హక్కు విలువను కళారూపాల్లో ప్రదర్శించారు. మీ భవిష్యత్ మీ ఓటు మీదనే ఆధారపడి ఉందని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఇదే క్రమంలోతప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు ముత్యం, రవి, గోవింద, గురవయ్య, రవి, వెంకటేశ్వర్రావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల ఇంటింటి ప్రచారం

శాలిగౌరారం 16 (ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సతీమణి గాదరి కమల గురువారం నాడు శాలిగౌరారం మండలంలోని ఊట్కూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ని, కిషోర్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తొమ్మిదిన్నర సంవత్సరాలలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని కిషోర్‌కు మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. s సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజాపేటలో బీఆర్ఎస్ ముమ్మర ఇంటింటి ప్రచారం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, మహిళా నాయకురాలు ఆడెపు రమాదేవి, మంచాల వీరేశం, మండల ఉపాధ్యక్షులు రేగు సిద్దులు, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, గుర్రం నర్సిములు, సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జాశ్వంత్, గొంగిడి యువసేన అధ్యక్షులు బిళ్ళకుదురు రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు



రాజాపేట (ప్రభాతవార్త):
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు చేశారు. దాత వితరణశీలి మంచాల భద్రయ్య కవితా దంపతులు ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించారు.




# వైరా ఆయకట్టు పరిధిలో పంటలను కాపాడాలి

*- రైతులు ఆందోళన, వినతి- 18న మహా ధర్నా 20 నుంచి రైతు దీక్ష*

*వైరా నియోజకవర్గ అభ్యర్థులు ప్రత్యక్షంగా పాల్గొనాలి: బొంతు రాంబాబు*



వైరా,నవంబర్16,ప్రభాతవార్త: వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా కాపాడాలని కోరుతూ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు వైరా ఐబిడిఈ కార్యాలయం వద్ద రైతులు తమ వరి పంట పొలాలు నుంచి వరి దుబ్బులు తీసుకొచ్చి అధికారులకు తమ పంట పరిస్థితి వివరించి ఆందోళన చేసి డిఈ శ్రీనివాసరావుకు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,వైరా సొసైటీ మాజీ చైర్మన్ తాతా రంగారావు మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో 20వేల ఎకరాల్లో వరి పంట ఒక్క తడి అందిస్తే రూ.100కోట్ల విలువ గల పంట రైతు చేతికి వస్తుందని, లేకపోతే రైతులు చేతి నుండి ఖర్చు చేసిన రూ.50కోట్లతో పాటు శ్రమ కూడా కోల్పోతారని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. వైరా రిజర్వాయర్ ప్రస్తుతం ఉన్న 10 అడుగులు నీరు విడుదల చేయవద్దనే ప్రభుత్వ ఆదేశాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథకు వినియోగించిన నీటికి ప్రత్యామ్నాయంగా సాగర్ జలాలు ఒక్క టిఎంసి వైరా రిజర్వాయర్‌కు తక్షణమే విడుదల చేయాలని కోరారు. సాగునీటి విడుదల రెండు రోజుల ఆలస్యం అయిన రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. సన్నచిన్నకారు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రత్యక్ష రైతు ఉద్యమ కార్యచరణకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నవంబర్ 18న వైరా ఇరిగేషన్ కార్యాలయం వదనద రైతులు మహా ధర్నా, 20న రైతు దీక్ష జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసలపాడు సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు, వైరా సొసైటీ డైరెక్టర్ వనమా చిన్న సత్యనారాయణ, సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, పారుపల్లి కృష్ణారావు, గొల్లపూడి హరినాధబాబు, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, జాలాది గోపాలరావు, సైదులు, బెజవాడ వీరభద్రం, కామినేని రవి, బాజోజు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు నమోదు

### ప్రచార సమయాలను విధిగా పాటించాలి...

### ఎన్నికల సిబ్బంది చంద్రశేఖర్



కారేపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త : ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కేసులు నమోదు అవుతాయని ఎన్నికల సిబ్బంది ఎంపీడీవో చంద్రశేఖర్ గురువారం పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా ఉదయం 7గంటల నుండి రాత్రి 10గంటల వరకు తమ పార్టీల తరుపున ప్రచారం చేసుకుని అవకాశం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో డిజే సౌండ్‌లు వినియోగించవద్దని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, అలాంటి వాటిపై ఫిర్యాధు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా కరపత్రాలతో ప్రచారం చేసే రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ప్రచురణ కర్తతో పాటు ఎన్ని కాపీలు ప్రింట్ చేశారో... వివరాలు ఉండాలని తెలిపారు. ప్రచార సమయం ముగిసిన తర్వాత గ్రామాల్లో ఏలాంటి సభలు సమావేశాలు నిర్వహించిన ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీలు ర్యాలీలు, ఊరేగింపులు సభలకు సంబంధించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల నియమావళి సంబంధించి పాటించాల్సిన నియమాలను అభ్యర్థులతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.

# రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలి-సమయపాలన పాటించండి....

కారేపల్లి,నవంబర్ 16, ప్రభాతవార్త : అంగన్వాడీ నిర్వహణ కేంద్రాలలో తప్పనిసరిగా సంబంధిత రిజిష్టర్‌లను వివరాలు సక్రమంగా ఉండాలని సీడీపీవో దయామణి గురువారం పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కామేపల్లిలో పని చేస్తున్న సూపర్‌వైజర్‌లందరూ సీడీపీవోతో కలిసి సింగరేణి మండలంలోని భాగ్యనగర్‌తండా సెక్టార్ పెరుపల్లి రావోజీ తండా భాగ్యనగర్‌తండా నడిమూరు, పోలంపల్లి, పోలంపల్లి కాలనీ, గొల్లగూడెం 2, చిట్యాల, బోడుసూర్యతండా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక చెక్ లిస్ట్ ఆధారంగా అంగన్వాడీ కేంద్రంలోని యాక్టివిటీస్ జరగాలి. రిజిస్టర్‌లు దేనితో ఏది టాలీ కావాలి... ప్రీస్కూల్ కార్నర్స్ ఉన్నాయా..? లేదా..? అని అడిగి



తెలుసుకున్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రం మానిటరింగ్ కమిటీ సమావేశాలు ప్రీ స్కూల్స్ కార్యక్రమాలు జరుగుతున్నాయా.....? నమోదైన లబ్ధిదారులందరూ హాజరవుతున్నారా అంశాలను చూశారు. అంగన్వాడీ కేంద్రాలలో పేరటితోటలు ఉన్నాయా...? ఆరోగ్యలక్ష్మీ మెను చార్ట్ స్కూలు టైమ్ టేబుల్ ఉన్నాయా...? లేదా...? అని పరిశీలించారు. రిజిస్టర్స్ అన్ని అప్‌డేట్ అయి ఉన్నాయా...? అంగన్వాడీ



కేంద్రాలలో స్టాకు సరిగ్గా ఉందా.... నిజ నిల్వ పుస్తక నిల్వ సరిపోయిందా...?వీటితో పాటు గృహ సందర్శనలు టీచర్లు సక్రమంగా నిర్వహిస్తున్నారా...? లేదా..? అని ఆరా తీశారు. ఇత్యాది విషయాలు 100మార్కుల తోటి ఒక చెక్‌లిస్ట్ తయారు చేసి పరిశీలించారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్లు శ్రద్ధ వహించడం లేదని సీడీపీవో గమనించారు. పనితీరు మార్చుకోవాలని ఆదేశించారు.

## బిఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల, నవంబర్ 16, ప్రభాతవార్త: వివిధ పార్టీల నుండి నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూనూరు దాస్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం పట్టణంలో మూడో వార్డు, పదవ వార్డు, పన్నెండో వార్డు ఎన్నిక ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మెండే సైదులు యాదవ్, అర్థం వెంకట్, కూనూరు శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# చేరికలతో రాజకీయ ప్రకంపనాలు...

### ఎన్నికల హోరులో ప్రధాన రాజకీయ పార్టీలు "సై"

కారేపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగిసిన తర్వాత సింగరేణి మండలంలో వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశాయి. వైరా నియోజకవర్గం పరిధిలోకి సింగరేణి మండలం రావడంతో నియోజకవర్గంలోని ప్రధాన రాజకీయ పార్టీలు మండల ఓటర్లపై ప్రధాన దృష్టి సారించారు. నియోజకవర్గ ఫలితం ప్రధానంగా ఈ మండల ఓటర్ల పైనే ఉండటంతో తమ ఆధిపత్యాన్ని చాటుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్ కాంగ్రెస్‌లకు చెందిన అభ్యర్థులతో పాటు జనసేన, సీపీఎం పార్టీల ప్రచారం తారస్థాయికి చేరుకుంది. ఇకపోతే మండలంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి 30కి పైగా సర్పంచులు, 14మంది ఎంపీటీసీలతో పాటు ఎంపీపీ, జడ్పీటీసీలు ఉండడంతో భారీ మెజార్టీ వైపు దృష్టిని సారించారు. కాగా కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకోవడంతో పాటు అధికార పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్‌లో చేరడంతో రాజకీయ సమీకరణాలు ఒకేసారి మారడంతో రాజకీయ ప్రకంపనాలు ప్రారంభమయ్యాయి. పోటాపోటీగా కాంగ్రెస్ టీఆర్ఎస్ శ్రేణులుకార్యక్రమాలు ముమ్మరం చేశారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థికి స్వల్ప మెజార్టీ లభించిన విషయం విధితమే. ఎన్నికల నియమావళి ప్రక్రియ నిబంధనల కనుగుణంగా పర్యవేక్షణ ఉండడంతో తమ ప్రచార కార్యక్రమాలను రాజకీయ పార్టీలు ప్రధానంగా ఇంటింటి ప్రచారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి.

## సాగర్‌లో గడువు దాటిన మందులు

## అమ్ముతున్న మందుల షాపులు



నాగార్జునసాగర్, నవంబర్ 16, ప్రభాతవార్త: గడువు అయిపోయిన మందులు అమ్ముతున్నారనే ఫిర్యాదు పైన నల్లగొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్‌రావు నందికొండలోనిపైలాన్, హిల్‌కాలనీ మెడికల్ దుకాణాల్లో తనిఖీలను నిర్వహించారు. పైలాన్ కాలనీలోని అయ్యప్ప మెడికల్ దుకాణంలో గడువు ముగిసిన మందులను రశీదులు లేకుండా కొన్ని మందులు ఫ్రిజ్‌లో కాకుండా బయటపెట్టి అమ్ముతున్నారని గుర్తించామని వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పైలాన్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. వీరితో అసిస్టెంట్ డైరక్టర్ దాసు ఉన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్‌షా విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

### బిజెపి వరంగల్ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

వరంగల్ , నవంబర్ 16, ప్రభాతవార్త: దేశంలో బిజెపిని మళ్లీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఈనెల 18న ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ కేంద్రమంత్రి సభకు బిజెపి నాయకులు, కార్యకర్తలు జనసేన కార్యకర్తలు, మంద కృష్ణ మాదిగ అభిమానులు పెద్దఎత్తున ప్రజలు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం జరుగుతోందని, రాష్ట్రంలో ప్రభుత్వం మారాలని, ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాజకీయ మార్పు కోసం తెలంగాణ ప్రజలు తహతహలాడుతున్నారని, బిజెపి యే ప్రత్యామ్నాయమని నిర్ణయించుకున్నందున బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు, మూడు స్థానాల్లో పోటీ పడతాయన్నారు. ప్రధానిపై విపక్షాలు బురద జల్లడం వల్లనే ఆయన ప్రజలకు మరింత ప్రేమిస్తున్నారని, బిజెపి అభివృద్ధి చెందుతుందన్నారు. వంశపారంపర్య, ఓటుబ్యాంకు రాజకీయాలను తిరస్కరించి, దేశ భద్రతకు మన సంస్కృతిని కాపాడుకోవాలని అంకితమైన బిజెపి మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను మార్చేందుకు దోహద పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో, సంక్షేమ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉంటుందని తెలిపారు.

# కన్నుల పండువగా మహా పడిపూజ

### - గజ్జల శ్రీను స్వామి గానమృతంతో మైమరిచిపోయిన అయ్యప్పస్వాములు

*తల్లాడ, నవంబర్ 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన కొండపల్లి రమేష్, సునీత దంపతులచే సగుర్తి కరుణాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో సత్తెనపల్లి గిరి గురుస్వామి, ఎర్రబోయినపల్లి వాస్తవ్యులచే మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆద్యంతం కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా వేద మంత్రోచ్ఛరణాలతో పలు రకాల ఫలరసాలు, రంగు రంగుల పువ్వులతో స్వామివారికి అభిషేకం చేసి స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషలతో, కోదాడ గజ్జల శ్రీను స్వామి గానామృతంతో, నృత్యాలతో స్వాములు ఆడిపాడారు. ఈ కారక్రమంలో మణికంఠలు, కన్నె స్వాములు, భవానీలు, గోవింద స్వాములు, ఆంజనేయ మాలధారులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.





# భాస్కర్‌రావు అనుచరుల ఇండ్లల్లో ఐటి సోదాలు





మొదటి పేజీ తరువాయి

విశ్వసనీయ సమాచారం మేరకు నిడమనూరు, హైద్రాబాద్, మిర్యాలగూడల్లో ఐటి సోదాలు గోప్యంగా జరగడంతో అధికార పార్టీలో గుబులు మొదలైనట్లు విమర్శలు వినవస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రధాన అనుచరులైన వైదేవికాలనీలో నివాసముంటున్న యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, రాజేంద్రపసాద్, పయిడిమర్రి నర్సింహ్మారావులతో పాటు పలువురి ఇండ్లపై, అదే విధంగా రైస్‌మిల్లర్స్ యాజమానులు బండారు కుశలయ్య, రంగా రంజిత్ ఇండ్లతో పాటు వారి యాజమాన్య భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న మహాతేజ, ఎంఆర్‌ఐ రైస్‌మిల్లుల్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. నిడమనూరు మండలంలోని శాఖాపురంలో భాస్కర్‌రావు బంధువుల ఇండ్లల్లో సోదాలు చేపట్టారు. అదే విధంగా అనుముల మండలం పాలెం వద్ద గల వజ్రతేజ రైస్‌మిల్లు యాజమాని చిట్టిపోలు యాదగిరి రైస్‌మిల్లు, ఇంట్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. ఐటి అధికారులు పలు బృందాలుగా విడిపోయి తాము నిర్దేశించుకున్న ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే వరకు ఐటి సోదాలు నిర్వహించారు. ఐటి అధికారులు సోదాలు చేసే సంస్థల, ఇండ్ల సమీపంలోకి ఎవరిని అనుమతించడం లేదు. స్థానిక పోలీసుల సహకారంతో వివిధ ప్రాంతాలకు చెందిన ఐటి అధికారులు అయా వ్యాపార, వాణిజ్య సంస్థల్లో నిర్వహించే దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోదాల వివరాలు వెల్లడించేందుకు అధికారులు అందుబాటులోకి రాలేదు. మిర్యాలగూడతో పాటు పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఐటి దాడుల పట్ల ప్రజలు పలు చోట్ల చర్చించుకుంటున్నారు.

### ఐటి దాడులకు నాకేమి సంబంధం లేదు: భాస్కర్‌రావు



వి ం ౦ా య ల గ ా డ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఐటిదాడుల గురించి స్పందించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ఐటి సోదాలతో తనకేమి సంబంధం లేదని, నాపైన ఐటి అధికారులు సోదాలు జరిపితే నేను ఎందుకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఐటి సోదాలను తనకు అంటకడుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడో వ్యాపారస్తులపై ఐటి దాడులు చేస్తే నాకేమి సంబంధమన్నారు. నా బంధువులు, నా కుమారుల ఇండ్లలో ఎలాంటి ఐటి సోదాలు జరగలేదని, వాటిపై సామాజిక, ప్రచార మాద్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తమన్నారు. నాకు పవర్ ప్రాజెక్ట్‌లు, ఇతర వ్యాపార వాణిజ్య సంస్థలు లేవన్నారు. తనకు ఉన్నట్లు నిరూపించినట్లయితే వారికి రాసిస్తానన్నారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయండి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ఆలేరులో శుక్రవారం ఉదయం 11 గంటలకు దొంతిరి సోమిరెడ్డి గార్డన్‌లో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గౌడ ఆత్మీయ సమ్మేళనానికి రాజాపేట, యాదగిరిగుట్ట, ఆలేరు 3 మండలాల నుండి గౌడన్నలు అందరూ ఇట్టి సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై గౌడ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణి గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, ఆరె యాదగిరి గౌడ్, మోటకొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందు మల్లేష్, పుట్ట మల్లేష్ గౌడ్, గనగాని శంకర్ గౌడ్, పాండవుల లక్ష్మణ్, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్ గౌడ్, పాండవుల భాస్కర్, కొనగాని వెంకటేష్, గడ్డమీది హరీష్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యుద్ఘాతానికి వ్యక్తి మృతి

*నడిగూడెం,నవంబర్ 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామాపురం గ్రామ సమీపంలో విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ ఎం.ఏడుకొండల్ కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్ల సైదులు(47) సర్వేనెంబర్ 190లో ఉన్న పొలం నుండి ట్రాక్టర్‌లో ధాన్యాన్ని తరలిస్తుండగా పైభాగాన విద్యుత్ తీగలు కర్రలకు తగిలి తెగిపడ్డాయి. చూసుకోకుండా వెళ్లడంతో కరెంట్ తీగలు తగలడంతో సైదులు మృతి చెందినట్లు ఎస్ఐ ఏడుకొండల్ తెలిపారు. మృతుడు కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసు_న్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పిఆర్‌టియు తెలంగాణ జిల్లా కమిటి ఎన్నిక

### అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా రామచంద్రారెడ్డి, భాస్కర్‌గౌడ్‌లు

*నల్లగొండ అర్బన్, నవంబర్ 16, ప్రభాతవార్త:*



పిఆర్‌టియు తెలంగాణ నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మంకెన రామ చంద్రారెడ్డి, బత్తిని భాస్కర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 15నజిల్లా కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతనకమిటి ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కందిమల్ల కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బాదం బిక్షపతి, ఆర్థిక కార్యదర్శిగా అద్దంకి సునీల్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌టియు తెలంగాణ సంఘం ఉపాధ్యాయులు సమస్యల కోసం నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చెన్నయ్య,మారెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సుంకరి బిక్షంగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి - డిఎమ్

*నార్కట్‌పల్లి, నవంబర్ 16 ప్రభాతవార్త*

టిఎస్ఆర్‌టిసి అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు మరిన్ని సేవలందించాలని నార్కట్‌పల్లి ఆర్‌టిసి డిపో మేనేజర్ వెంకటమ్మ అన్నారు.గురువరాం డిపో పరిధిలో అక్టోబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్ కండక్టర్లకు మరియు పిహెచ్‌బి డ్రైవర్లకు ఆదర్శ ఉద్యోగులుగా ఎంపిక చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందించి సన్మానించి మాట్లాడారు.సన్మానగ్రహీతలు డి.సుజాత, జీ.రాధిక, ఎం.పద్మావతి, శ్రీనివాస్, అనిల్ కుమార్, డ్రైవర్లు జె.స్వామి, జి.లక్ష్మణ్, ఎండి.ఇంతియాజ్ తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు ట్రాఫిక్ సిబ్బంది , సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యం : పైళ్ల శేఖర్‌రెడ్డి

### కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు



**బీబీనగర్, నవంబర్ 16 (ప్రభాతవార్త) :** గిరిజనుల సంక్షేమం కోసమే కేసీఆర్ తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారని, బిఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమౌతుందని భువనగిరి నియోజవకర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నెలరుగొమ్ముల మీదితండా, బాగ్దాయరా, రాయరావుపేట, జమీలాపేట, జియాపల్లి, జియాపల్లి తండా గ్రామాల్లో గురువారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా మారిందన్నారు. రాష్ట్రంలో అమలు అమలుతున్నా సంక్షేమ పథకాలతో పేదలు సంతోషంగా ఉన్నారన్నారు. వారంటీ లేని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో, ఓటు బ్యాంకు లేని బిజెపి బిసి సిఎం పేరుతో ప్రజల ముందుకు వస్తున్నారని వారు చెప్పే మాటలు నమ్మి గోసపడవద్దన్నారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పనుల్లో కష్టాలు కన్నీళ్ల తప్ప ఏమి లేవని తెలంగాణ రాష్ట్ర ఏర్పాడ్డాక ప్రజల్లో సంతోషాన్ని చూస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర సంక్షేమ పథకాలు అందాయని భవిష్యత్తులో మరిన్ని పథకాలు ప్రజలకు చేకూరుతాయన్నారు. భువనగిరి నియోజవకర్గంలో మన కళ్ల ముందే జరిగిన అభివృద్ధి కన్పిస్తుంటే వేరే పార్టీలు మనకు అవసరమా అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అభివృద్ధిని కాక్షించే ప్రభుత్వం మనకు మేలు చేసే ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోచుకోవడం దాచుకోవడం మోసం చేసే పార్టీ అన్నారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతులను కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. రైతు సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని రైతులు గమనించాలన్నారు. రైతుల కోసం అనేక పథకాలు తీసుకువచ్చిన ఘనత సిఎం కేసిఆర్‌దేనన్నారు. నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు పథకంను అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని వర్తింప జేసి దళితులను ధనవంతులను చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. తనను మరోసారి ఆశీర్వదించి మరింత అభివృద్ధి జరిగేలా సహకరించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో భువనగిరి నియోజవకర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డికి అడుగడుగున ప్రజలు నీరాజనం పలికారు. పలు గ్రామాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. వివిధ పార్టీల నుంచి పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, నాయకులు గాదె కవిత నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, మన్నె బాలరాజు, పిట్టల శ్యామల, సర్పంచులు బొర్ర సంతోష రమేష్, కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, యర్కల విజయలక్ష్మీ పాండురంగ గౌడ్, సంకూరి నాగరాజు, కురుమిళ్ల కృష్ణారెడ్డి, సోం రమేష్, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, జాన మల్లేశం, పంజాల రమేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.





# గిరిజన అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



**తుర్కపల్లి (ప్రభాతవార్త):** గిరిజన అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బిలియా తండా, జెగ్యా తండా, బద్యా తండా, ధర్మారం, పెద్ద తండా, ధర్మారం, క్షల గడ్డ తండా, రామోజీ నాయక్, గొల్లగూడెం, మర్రికుంట తండా, దేవోజి తండా, గోగుల గుట్ట తండా, మోతీరామ్ తండా, కొత్త బాయి తండా, బబ్లు నాయక్, తండ, పర్యబాయి తండా, రాములు తండా, పెద్ద తండా, సూక్య తండా, జ్యోతిరామ్ తండా, మామిడి కుంట తండా, సంగీతండా గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజన తండాలను గ్రామపంచాయతీగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీగా మార్చి గిరిజనులకు ఆత్మ గౌరవాన్ని కల్పించడంతోపాటు వారి అభ్యున్నతకు పాటుపడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. గిరిజన గ్రామాల్లో స్వయం పాలన అందించిన గొప్ప మనసున్న వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ఒకసారి ఆశీర్వదించాలని కోరారు. గ్రామపంచాయతీలకు పక్క భవనాలను నిర్మిస్తామన్నారు. తనను మరొకసారి గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనవత్ బిక్కు నాయక్, ఎంపీపీ భుక్యా సుశీల రవీందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ షరీఫ్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, జ్యోతి భాస్కర్, సురేష్ నాయక్, శారద శంకర్, మీనా పండు, సరితా రామోజీ నాయక్, రమావత్ మంజుల మహేందర్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటా: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్





**మోతె, నవంబర్ 16, (ప్రభాతవార్త):** ఓటు వేసి ఆశీర్వదించండి మండల ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బో డ బం డ్ల గూ డెం, అన్నారిగూడెం, ఉర్లుగొండ, విబలాపురం, నాగయ్యగూడెం, మామిల్లగూడెం, తుమ్మలపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిది సంవత్సరాలలో బారాన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ప్రజలు గమనించాలన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుపెట్టుబడి సాయం, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పించన్లు, మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, రైతుబీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టానని, కొంతమంది ఓర్వలేక నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు వాటిని తిప్పి కొట్టాలన్నారు. గ్రామాల్లో ఎమ్మెల్యేకు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వివిధ పార్టీల నుంచి చేరిన కార్యకర్తలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కన్నంత రెడ్డి, శశిధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, ఎం. సతీష్, ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, దేవుల, జానీపాషా, నూకల యుగందర్‌రెడ్డి, నరేష్, కట్ల నర్సయ్య, మండవ రామ్మూర్తి, మామిడి సీతారాములు, సోమిరెడ్డి నర్సిరెడ్డి, నూకల మదుసుదన్‌రెడ్డి, గుండాల వీరస్వామి, యాతాకుల ఉపేందర్, సొందు, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసి రైతుల ఉసురు తీయకండి

### రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు దబ్బెటి శైలజ



**మోత్కూరు (ప్రభాతవార్త):** రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చి, పెట్టుబడికి రైతుబంధు ఇచ్చి రైతులను ఆదుకునే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంట్ ఇస్తాం అని, రైతు బంధు వృధా అనడం విడ్డూరంగా ఉందని, మూడు గంటల కరెంట్ ఇచ్చి పంటలు పండకుండా చేసి తెలంగాణను ఎడారి చేద్దామని కలలు కంటున్నా రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు దబ్బెటి శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు 10హెచ్‌పీ పవర్ మోటార్ పెట్టుకోవాలని అన్నప్పుడే రేవంత్ రెడ్డికి ఎద్దు తెల్వదు వ్యవసాయం తెల్వదని అర్ధం అవుతున్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అన్ని రంగాలకు కావలసినంత కరెంట్ ఇస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని చూసి ఓర్వలేక సమైక్యవాది రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజానీకాన్ని తన మాయ మాటలతో పక్కదోవ పట్టిస్తున్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి తన అజ్ఞానంతో రాచకొండ భూములను ల్యాండ్ పూలింగ్ చెయ్యాలనడం, అట్టర్ ఫ్లాప్ ఫెయిల్యూర్ అయిన అమరావతి మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవడం చూస్తుంటే 2012లో అప్పటి కాంగ్రెస్ హయాంలో సెజ్‌ల పేరిట జరిగిన ల్యాండ్ స్కామ్‌లు గుర్తొస్తున్నాయని అన్నారు. ఈ సీజన్‌లో 58 సంవత్సరాలలోనే అత్యల్ప వర్షపాతం నమోదయిందని, 89.6 మిల్లీ మీటర్లు వర్షపాతం రావలసింది కేవలం 7.5 మిల్లీ మీటర్లు వర్షపాతం మాత్రమే నమోదు అయిందని, అయినా కూడా తెలంగాణలో ఎక్కడ కూడా ఆ ప్రభావం పెద్దగా కనిపిస్తలేదు అంటే కారణం కాళేశ్వరం, మిషన్ కాకతీయ, కేసీఆర్ దూర దృష్టి దార్శనికత్వమే తెలంగాణ రైతాంగానికి శ్రీరామ రక్ష అని, ఇలాంటి నాయకున్ని మరోసారి గెలిపించుకొని రైతాంగానికి మరింత మేలు జరగడానికి దోహదపడాలని, తుంగతుర్తిలో గాదరి కిషోర్ కుమార్‌కి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, కేసీఆర్‌ని మరోసారి సీఎం చేసుకోవాలని కోరారు.

# పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన పోలీస్ ఉన్నత అధికారులు



**వలిగొండ (ప్రభాతవార్త) :** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో పోలింగ్ స్టేషన్‌లను గురువారం భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్యలు మండలంలోని రెడ్లరేపాక, కంచనపల్లి, దాసిరెడ్డిగూడెం, నాగారం, గోకారం, సంగం గ్రామాలలో ఉన్న పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ముఖ్యంగా మంచినీరు, ర్యాంప్‌లు, విద్యుత్ సౌకర్యాలు, మెడికల్ కిట్స్, వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట రామన్నపేట సీఐ మోతీరాం, వలిగొండ ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్‌లు ఉన్నారు.

# జిల్లాలో ఎన్నికల బరిలో 95 మంది అభ్యర్థులు

- ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలి
- విలేఖరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 16 - ప్రభాతవార్త:

నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తదుపరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, పోస్టల్ బ్యాలెట్ ఫారం 12, 12డీ ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీకి వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సీజర్స్ సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, శాంతిభద్రతలు పర్యవేక్షణ పరిశీలకులు తదితర అంశాలపై ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు నియోజకవర్గాల్లో 136 మంది అభ్యర్థులు, 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని, 13వ తేదీన పరిశీలనలో 16 మంది అనర్హులుగాను, 15వ తేదీన 25 మంది నామినేషన్లు ఉప సంహరించుకున్నట్లు చెప్పారు. పినపాకలో 18 మంది, ఇల్లెందులో 20 మంది, కొత్తగూడెంలో 30 మంది, అశ్వారావుపేటలో 14 మంది, భద్రాచలంలో 13 మంది కలిపి మొత్తం 95 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. వీరిలో గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ పార్టీల నుంచి 20 మంది, రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీలు 28 మంది, స్వతంత్ర అభ్యర్థులు 47 మంది ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 4,71,745 మంది పురుషులు, 4,94,650 మంది మహిళలు, 44 ఓటర్లు ఉన్నారని కలిపి 9,66,439 మంది ఇతరులు అన్నారు. జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో 300 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 512 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,93,73,711 కోట్ల నగదు, 2,48,01,333 కోట్ల విలువైన మద్యం, ఇతర వస్తువులు కలిపి రూ.6,85,11,795 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీపీఆర్వో శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## చాగల్లులో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాలోని చాగల్లులో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం గురువారం చాగల్లుకు చేరుకుని అక్కడ భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి చాగల్లు వాసులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వేలాదిమంది చాగల్లు వాసులు శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

## శ్రీ అహోబిలం మఠం వేదికగా కోటి కుంకుమార్చన ప్రారంభం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

శ్రీ అహోబిల మఠం వేదికగా గురువారం నుండి ఈనెల 24వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కోటి కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని శ్రీ అహోబిల మఠం వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి తెలిపారు. ఈ కోటి కుంకుమార్చనలు ఈ నెల 24వ తేదీ వరకు జరుగునని తెలియజేశారు. పూజకు కావాల్సిన సామాన్లు అన్ని ఉచితంగానే ఇవ్వబడునని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు.

## కార్తీక మాస తొలి గురువారం అన్నదానంలో పాల్గొన్న 2500 మంది భక్తులు, స్వాములు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో కార్తీక మాసం తొలి గురువారం పురస్కరించుకొని బాబాకు ప్రత్యేక అభిషేకం అర్చనలు చేశారు. డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు జ్ఞాపకార్థంగా వారి సతీమణి స్వర్ణకుమారి కార్తీక మాసం తొలి గురువారం పురస్కరించుకొని అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు, భక్తులు సుమారుగా 2500 మంది బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. నాగేశ్వరరావు కుమార్తె, అల్లుడు యలమర్తి లక్ష్మీ శ్రీనివాస్



ఆనంద్‌లకు ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి శాలువాతో సత్కరించి బాబా వారి మెమొంటోను అందజేశారు. వీరితో పాటు కోశాధికారి కుంచాల రమేష్, కమిటీ సభ్యులు ఉన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పంచాయతీ ఈవోకు భగవాన్‌దాస్ కాలనీ వాసుల వినతి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణం భగవాన్‌దాస్ కాలనీలోని వడ్ల బజారు 2వ లైన్ అయినా మార్కెట్ వెళ్లే దారిలో నడవడానికి ఆ దారిలో చాలా ఇబ్బందిగా ఉందని, దారిలో నీళ్లు కూడా పారి నిల్వ ఉంటున్నాయని, ఈ యొక్క రోడ్డుని సిమెంట్ రోడ్డుగా మార్చి ఈ రోడ్డులో రెండు వీధి స్తంభాలు వేయవలసిందిగా కాలనీ వాసులు గ్రామపంచాయతీ ఈవోకు గురువారం వినతిపత్రం సమర్పించారు. కోరారు. దీనికి ఈఓ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను తక్షణమే చేసిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేగొండి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కాక సుజాత, లక్ష్మి, కళావతి, హేరా, కుమార్, కల్కి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ ఇప్పుడు గుర్తొచ్చారా?

-మంత్రిగా ఉన్నప్పుడే ఎన్‌టిఆర్ విగ్రహం ఎందుకు పెట్టలేదు
-ఎన్నికల జిమ్మిక్కులను కమ్మ సామాజికవర్గం క్షుణ్ణంగా గమనిస్తుంది
-బీఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి అనిల్‌కుమార్

ఖమ్మం, ప్రభాతవార్త



గతంలో మంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ఎన్‌టిఆర్ ఊసే ఎత్తని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావుకు ఇప్పుడు ఎన్‌టిఆర్ గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ప్రక్చర్ ఇంజనీర్స్ డెవలపర్స్ చైర్మన్ వాసిరెడ్డి అనిల్‌కుమార్ అన్నారు. లకారం ట్యాంక్‌బండ్‌న తన హయంలో జరిగిందని చెప్పుకుంటున్న తుమ్మల అదే సమయంలో అక్కడ ఎన్‌టిఆర్ బొమ్మ పెట్టాలన్న ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కమ్మ సామాజిక వర్గానికి దగ్గరయ్యేందుకు ఇప్పుడు ఎన్‌టిఆర్, చంద్రబాబుల జపం చేస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ఖమ్మంలో జరిగిన అభివృద్ధికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రూపశిల్పిగా మారారని ఖమ్మం నగర చరిత్ర లో ఇంతటి అభివృద్ధిని ఏనాడు చూడలేదని అన్నారు. ఖమ్మం నియోజ కవర్గంలో కమ్మ సామాజికవర్గం పువ్వాడ అజయ్‌కుమార్‌కు దూర మవుతున్నట్లు ప్రత్య ర్థులు చేస్తు న్న ప్రచారాన్ని ఎవరూ నమ్మ బోరని అన్నారు. ఖమ్మం స్థానిక నేతగా తోటి సామాజిక వర్గానికి ఎల్లవేళలా అండగా ఉండే అజయ్ కుమార్‌ను కాదని పారాచూట్ నేతలను, ఎన్నికల సమయంలోనే కుల జపం చేసే నేతలను సదరు సామాజిక వర్గం నమ్మబోదని అన్నారు. మరో పదేళ్ళ పాటు తమ ప్రతినిధిగా అజయ్‌కుమార్‌ను ఎన్నుకోవడానికి ప్రజలంతా సన్నద్ధమవుతున్న వేళ జరుగుతన్న విష ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని పిలుపునిచ్చారు.

## జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

- రూ.3,20,67,293 స్వాధీనం

కొత్తగూడెం క్రైం, నవంబర్ 16 - ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ అమలైన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇప్పటి వరకు రూ.3 కోట్ల 20 లక్షల 67 వేల 293 పట్టుబడినట్లు చెప్పారు. గుడుంబా, నాటుసారాయి, నల్లబెల్లం, బీర్లు, మద్యం బాటిల్లు తదితర వాటి మొత్తం విలువ రూ.3,20,67,293 ఉంటుందని అధికారులు తెలిపారు.